Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 124, పేజీలు - 08
మంగళవారం, జూలై 25, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## కుదిరితే టికెట్..
# కాదంటే ప్యాకేజ్



### - కండీషన్స్ అప్లయ్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గరపడుతోంది. రోజురోజుకూ పొలిటికల్ హీట్ పెరుగుతోంది. మూడు ప్రధాన పార్టీల్లోనూ వలసలపై సీరియస్ చర్చలు జరుగుతున్నాయి. మూడో కంటికి తెలియకుండా సంప్రదింపుల పర్వం ఊపందుకుంది. వీలైతే టికెట్ లేదంటే ప్యాకేజ్ ఇవే చర్చల్లోని కీలక అంశాలు. ప్రధాన పార్టీల్లో ఇలాంటి పాలిటిక్స్ కొనసాగుతుండగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లో ఇవి కాస్త ఎక్కువే ఉన్నాయి. టికెట్ కన్ఫామ్ చేస్తే వెంటనే చేరిపోవడానికి కూడా నేతలు రెడీ అంటున్నారు.



6లో ▶

## మణిపూర్ ఘటనలపై
# అట్టుడికిన పార్లమెంట్

### - అమిత్ షా కీలక ప్రకటన



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) మణిపూర్ ఘటనలపై పార్లమెంట్ ఉభయసభలు అట్టుడికాయి. ఉదయం సమావేశమైనప్పటి నుంచి ఉభయసభల్లోనూ విపక్షాలు మణిపూర్ ఘటనలపై ప్రధాని మోడీ స్పందన కోరుతూ కార్యకలాపాల్ని అడ్డుకున్నాయి. కేంద్రం తరపున మంత్రులు పదే పదే విజ్ఞప్తి చేసినా, స్పీకర్, రాజ్యసభ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ నచ్చజెప్పేందుకు ప్రయత్నించినా విపక్షాలు శాంతించలేదు. అసలే ఇండియా పేరుతో కొత్త కూటమి ఏర్పాటు చేసుకుని ఏకమైన విపక్షాలు ఉమ్మడి నిరసనలు కొనసాగించాయి. దీంతో ఉభయసభలు పదే పదే వాయిదా పడ్డాయి. విపక్షాల నిరసనలతో సోమవారం లోక్‌సభ, రాజ్యసభ కార్యకలాపాలు నేటికి వాయిదా పడ్డాయి. వర్షాకాల సమావేశాల మూడో రోజు పార్లమెంటు మణిపూర్ పరిస్థితిపై

6లో ▶

## పవన్‌పై కోర్టుకెళ్లిన
# వాలంటీర్

### - మానసిక వేదనకు గురి చేశారని న్యాయం చేయాలని విజ్ఞప్తి



**అమరావతి (ప్రశ్న న్యూస్)** విజయవాడ సివిల్ కోర్టులో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై పరువునష్టం పిటిషన్ దాఖలైంది. పవన్‌పై పిటిషన్ వేశారు ఓ వాలంటీర్. వాలంటీర్ ఇచ్చిన పిటిషన్‌ను విచారణకు స్వీకరించారు న్యాయమూర్తి. తమపై పవన్ చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల మానసిక వేదనకు గురై న్యాయం చేయాలని కోర్టును ఆశ్రయించినంటున్నారు మహిళా వాలంటీర్ ఐపీసీలోని వివిధ సెక్షన్ల కింద పిటిషన్ దాఖలు చేశారు వాలంటీర్ తరపు న్యాయవాదులు బాధితురాలు పవన్ వ్యాఖ్యల పట్ల మనోవేదనకు గురయ్యారని కోర్టును ఆశ్రయించిన తర్వాత కచ్చితంగా విచారణ జరుగుతుంది బాధితురాలి స్టేట్మెంట్ రికార్డ్ చేసిన తర్వాత పవన్ కల్యాణ్‌కు కోర్టు నోటీసులు ఇస్తుందని తెలిపారు. ఈ కేసులో పవన్ కల్యాణ్ కోర్టుకు హాజరు కావాల్సి ఉంటుందంటున్నారు బాధితురాలి తరపున న్యాయవాదులు విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటుంది

6లో ▶

## వీఆర్ఏలకు సీఎం
# గుడ్‌న్యూస్

### - ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు, జీవో విడుదల



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో దాదాపు మూడు సంవత్సరాల తర్వాత వీఆర్ఏలకు (విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్) ప్రభుత్వం శుభవార్త వినిపించింది. రెవెన్యూ వ్యవస్థలో మార్పుల కారణంగా వీరిని ప్రభుత్వం పక్కకు పెట్టిన సంగతి తెలిసిందే. తాజాగా వీఆర్ఏలుగా పనిచేస్తున్న అందరినీ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించింది. రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న మొత్తం 20,555 మంది వీఆర్ఏలను సూపర్ న్యూమరరీ పోస్టుల్లో క్రమబద్ధీకరించనున్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు సీఎస్ శాంతికుమారి సోమవారం

6లో ▶

## పెత్తందారులపై
# పేదల విజయం

### - ఇది ఏపీ చరిత్రలో నిలిచిపోయే రోజు

- అమరావతిలో పేదలకు ఇళ్లు
- శంకుస్థాపన చేసిన సీఎం జగన్
- చరిత్రలో నిలిచిపోయే రోజన్న సీఎం



అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్ర చరిత్రలోనే ప్రత్యేకంగా నిలిచిపోయే రోజు అన్నారు ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్. పెత్తందారులపై పేదవాడు సాధించిన విజయంగా అభివర్ణించారు. చరిత్ర ఉన్నంతవరకూ ఇవాళ మరిచిపోలేని రోజని ఇంటి పట్టాలు అందించి ఇప్పుడు ఇళ్ల నిర్మాణానికి పునాదులు వేస్తున్నామన్నారు. అమరావతిలో నిరుపేదలకు నవరత్నాలు%--%పేదలందరికీ ఇళ్లు పథకం కింద సీఆర్‌డీఏలో 50వేలకు పైగా ఇళ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం లబ్దిదారులకు నిర్మాణాలకు సంబంధించిన పత్రాలను అందజేశారు. పేరుకు ఇది రాజధాని పేదలకు ఇళ్లు ఉండొద్దా అని ప్రశ్నించారు సీఎం. పేదలకు వ్యతిరేకులంతా కోర్టుల్లో 18 కేసులు వేసి అడ్డుకోవాలని చూశారని మూడేళ్ల పాటూ పేదల తరపున పోరాటం చేసి విజయం సాధించామన్నారు. ఈరోజు నుంచి ఇది అందరి అమరావతి పేదలకు అండగా మార్పు మొదలైందన్నారు. చంద్రబాబు అండ్ కో పేదలకు ఇళ్లు ఇవ్వొద్దని హైకోర్టుకు

6లో ▶

## తెలంగాణ బడి వేళల్లో
# మార్పులు

- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- రాష్ట్రంలోని స్కూళ్ల టైమింగ్స్‌లో మార్పు
- తక్షణమే అమలు చేయాలని ఉత్తర్వులు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని స్కూళ్ల టైమింగ్స్‌లో మార్పులు చేసింది. ఇక నుంచి స్కూళ్లు ఉదయం 9.30 గంటల నుంచి ప్రారంభమయ్యేలా మార్పులు తీసుకొచ్చింది. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు కూడా జారీ చేసింది. దీంతో ఇకపై ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు ప్రైమరీ స్కూళ్లు,

6లో ▶

## బీజేపీ ధర్నాకు
# హైకోర్టు అనుమతి

### - కేంద్రానికి వ్యతిరేకంగా చేసే ధర్నాలపై ప్రశ్నించిన హైకోర్టు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ జులై 25న తెలంగాణ భారతీయ జనతా పార్టీ ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన ధర్నాకు హైకోర్టు అనుమతిచ్చింది. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్రూం ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించాలంటూ మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ధర్నాకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. అయితే, జులై 14, 20న ధర్నాకు అనుమతి కోరుతూ దరఖాస్తు చేసినప్పటికీ పోలీసులు అనుమతి ఇవ్వలేదని బీజేపీ తరపున ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీ ప్రదీప్ కుమార్ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి ధర్మాసనం అత్యవసర విచారణ జరిపింది.

ఈ సందర్భంగా ధర్నా చౌక్ వద్ద ధర్నాకు ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని పోలీసులను హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. ఫ్లైఓవర్ పనులు జరుగుతున్నాయని 1000 మంది ధర్నాలో పాల్గొంటే ట్రాఫిక్, శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతాయని పోలీసుల తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే,

6లో ▶

# కారులోకి కాంగ్రెస్ నేత

### - కేసీఆర్ సమక్షంలో చేరిన అనిల్ కుమార్ రెడ్డి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. భువనగిరి డీసీసీ అధ్యక్షుడు అనిల్ కుమార్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. భువనగిరిలో తన అనుచరులతో సమావేశం నిర్వహించిన అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనిల్ కుమార్ రెడ్డి నేరుగా ప్రగతి భవన్ వెళ్లారు. సోమవారం రాత్రి సీఎం కేసీఆర్ సమక్షంలో అనిల్ కుమార్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనిల్ కుమార్ రెడ్డికి గులాబీ కండువా కప్పిన సీఎం కేసీఆర్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. భువనగిరి నియోజకవర్గంలో ఎంపీ కోమటిరెడ్డి

6లో ▶

# వరుణుడి కుమ్ముడు

- హైదరాబాద్‌లో కుండపోత వర్షం
- చెరువుల్లా మారిపోయిన నగర రోడ్లు
- కిలోమీటర్ల మేర నిలిచిపోయిన ట్రాఫిక్
- బయటకు రావొద్దని హెచ్చరికలు జారీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ జంట నగరాల్లో వర్షం దంచికొట్టింది. ఉదయం నుంచి సాధారణంగానే ఉన్న వాతావరణం ఒక్కసారిగా మారిపోయి కుండపోత వాన కుమ్మరించింది. నగరంలోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, ఖైరతాబాద్, అమీర్‌పేట, ఎస్సార్ నగర్, ఎర్రగడ్డ, సనత్ నగర్, యూసఫ్ గూడ,

6లో ▶

## అమిత్ షాతో
# బండి సంజయ్ భేటీ



**హైదరాబాద్ / న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల వేడి రాజుకుంటోంది. ఈ ఏడాది చివరి నాటికి కొత్త ప్రభుత్వం ఏర్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికార భారత్ రాష్ట్ర సమితి ప్రచార కార్యక్రమాలపై దృష్టి సారిస్తోంది. ఈ దిశగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికే పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. తన దూకుడు పెంచారు.ఎన్నికలకు

6లో ▶

## ఏరు దాటాక తెప్ప తగలేయడం
# మామా, అల్లుళ్లకు అలవాటే



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్ రావులపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. మునుగోడులో కమ్యూనిస్టుల మద్దతుతో గెలిచి ఇప్పుడు ఎర్రజెండా మోసేటోడే లేరని మాట్లాడుతున్నారని విమర్శించారు. 'ఏరు దాటాక తెప్ప తగలేయడం మామా, అల్లుళ్లకు అలవాటేనని మరోసారి రుజువు చేశారు హరీశ్ గారూ' అని ట్వీట్ చేశారు. ఈ ఊసరవెల్లుల గురించి కమ్యూనిస్టు సోదరులు ఎంత త్వరగా అర్థం చేసుకుంటే వారికి, సమాజానికి అంత మంచిదని చెప్పారు.

6లో ▶

ప్రజాప్రశ్న

హైదరాబాద్, మంగళవారం 25, జూలై 2023

# హామీల బ్రహ్మాస్త్రంతో సిద్ధమవుతున్న బీఆర్ఎస్

## – ఆగస్టులో అభ్యర్థుల జాబితా, మేనిఫెస్టో విడుదల

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు, తెలంగాణ సీఎం చంద్రశేఖర్‌రావు తన వ్యూహాలకు పదును పెడుతున్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలను ఆకర్శించేందుకు, ఓటర్లను బీఆర్ఎస్ వైపు తిప్పుకునేలా మేనిఫెస్టోలో సరికొత్త పథకాలు పొందుపరిచే పనిలో పడ్డారు. ఇప్పటికే తెలంగాణలో సీఎం కేసీఆర్ పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టేందుకు పావులు కదుపుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు దృష్టి సారించని, రంగాలు, వర్గాలపై దృష్టి సారిస్తున్నారు. ప్రభుత్వ పథకాలు అందని వర్గాల కోసం ప్రత్యేకంగా పథకాలు ప్రవేశ పెట్టే ఆలోచనలో ఉన్నారు. ఇందుకోసం ఇతర రాష్ట్రాల్లోని వివిధ పార్టీల మేనిఫెస్టోలను అధ్యయనం చేయాలని అధికారులకు సూచించినట్లు సమాచారం. ఇప్పటికే అధికారులు ఆయా పనుల్లో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకూ కళ్యాణ లక్ష్మి – షాదీ ముబారక్ కింద ప్రభుత్వం లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. ఈ పథకం కింద మరింత మందికి ప్రయోజకం కలిగించేలా మార్పులు, సాయం మొత్తాన్ని పెంచే ఆలోచనలో కూడా సీఎం ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కేసీఆర్ తన 'బ్రహ్మాస్త్ర' పథకాలను అమలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. వీటి గురించి ఇప్పటికే పలు సూచనలు, సలహాలు తీసుకున్నారు. సరైన సమయంలో సరికొత్త పథకాలను ఆవిష్కరించనున్నారు. పార్టీ మేనిఫెస్టో విడుదల సమయంలో పథకాలు వెల్లడించనున్నారు. ఆగస్టులో బీఆర్ఎస్ అభ్యర్థుల మొదటి జాబితా ప్రకటించే అవకాశం ఉందని బీఆర్ఎస్ పార్టీ వర్గాల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా మేనిఫెస్టోను విడుదల చేసే అవకాశం ఉందన్నారు. వృద్ధులు, వితంతువులకు 2,016 నుంచి 3,016 ఆసరా పెన్షన్లు అందిస్తున్నారు. వీటిని పెంచేందుకు బీఆర్ఎస్ అధినేత ఆలోచన చేస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఇటీవల వికలాంగుల పింఛన్ 3,016 నుంచి 4,016కు పెంచారు. అలాగే పింఛనుదారుల వయస్సును 60 నుంచి 57 సంవత్సరాలకు తగ్గించారు.

ప్రస్తుతం ఉన్న పథకాలను కొనసాగిస్తూనే, మరికొన్ని పథకాల రూపకల్పనపై బీఆర్ఎస్ దృష్టి సారిస్తోంది. 2018లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, రైతు బంధు పథకాలను ప్రకటించారు. ఐదేళ్ల క్రితం పార్టీ తిరిగి అధికారంలోకి రావడానికి ఈ పథకాలు దోహదపడ్డాయి. తాజాగా ఈ సారి ఎన్నికల్లో సైతం గెలిచేందుకు, ప్రజలను ఆకర్శించడానికి ప్రభుత్వం పథకాలు రచిస్తోంది.

బీఆర్ఎస్ ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలకు సంవత్సరానికి సుమారు రూ. 60,000 కోట్లు ఖర్చు చేస్తోంది. ప్రజలకు చెప్పిన వాటి కంటే ఎక్కువగా దళిత బంధు, ఇతర డజను పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కేసీఆర్ అన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతకైనా సిద్ధంగా ఉందన్నారు.

కేంద్రం కొన్ని తెలంగాణ పథకాలను ఉచితాలుగా విమర్శించినా, చాలా రాష్ట్రాలు తెలంగాణ సంక్షేమ పథకాలను అనుకరిస్తున్నాయని, రైతుబంధు, 24%ఇ%7 ఉచిత విద్యుత్ అమలు చేయాలని దేశవ్యాప్తంగా రైతులు డిమాండ్ చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా మండలి ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ వినోద్ కుమార్ అన్నారు. జనతాదళ్ (సెక్యులర్) వంటి పార్టీలు కర్ణాటక ఎన్నికల్లో తమ మేనిఫెస్టోల్లో రైతు బంధు వంటి పథకాలను కూడా చేర్చాయని ఆయన గుర్తు చేశారు.

## మనం పని మనం చేసుకోవాలి

**మెదక్ :** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణం లో మాజీ రాజ్యసభ సభ్యుడు వొడితేల రాజేశ్వర్ రావు విగ్రహాన్ని ఆర్థిక , వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ఆవిష్కరించారు. అనంతం హరీష్ రావు మాట్లాడుతూ.. రాజేశ్వర్ రావు విగ్రహం ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. 2001 తరువాత నాకు రాజేశ్వర్ రావుతో సానిహిత్యం పెరిగిందని అన్నారు. రాజేశ్వర్ రావు బ్రతికి ఉంటే ఇప్పుడు తెలంగాణ అభివృద్ధిని చూసి సంతోషపడేవారని తెలిపారు. రాజేశ్వర్ రావు వ్రాసే సాహిత్యాలు,వ్యాసాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి చాలా దోహదపడ్డాయని అన్నారు. గల్లీ నుండి ఢిల్లీ దాకా ఎదిగిన వ్యక్తి రాజేశ్వర్ రావు, ఉరి పేరునే ఇంటి పేరుగా మార్చుకున్న మహనీయుడు అని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కాంగ్రెస్ పార్టీ లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి కృషి చేసిన వ్యక్తి రాజేశ్వర్ రావు అని తెలిపారు. ఆ రోజుల్లో నక్సలైట్లు అంటే భయపడేవారు రాజకీయ నాయకులు కానీ నక్సలైట్లు కూడా ఇష్టపడే వ్యక్తి రాజేశ్వర్ రావు అని అన్నారు. ఆ కుటుంబం నుండి నేను కూడా చాలా నేర్చుకున్నానని గుర్తు చేసుకున్నారు. రాజకీయంగా ఎంత ఎదిగిన తన స్వగ్రామం మాత్రం మర్చిపోనీ వ్యక్తి రాజేశ్వర్ రావు అని మంత్రి హరీష్ రావు అన్నారు.వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని మంత్రి హరీశ్ రావు అన్నారు. చెత్త వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నడక, చెత్త సేకరణ ద్వారా ఆరోగ్యంతో స్వచ్ఛ టౌన్ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఇందులో భాగంగా 'మా చెత్త మనదే' అంటూ సిద్దిపేటలో ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 18వ వార్డులో నడుచుకుంటూ వెళ్తూ మురికి కాల్వలో పేరుకుపోయిన పేపర్లు, కవర్లను స్వయంగా తొలగించారు. చెత్తాచెదారం పేరుకుపోవడంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొంటుందని అంటున్నారు. ఇల్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిన్న ఉదయం 10 గంటలకు 10 నిమిషాల పాటు దోమల నివారణ కార్యక్రమంలో భాగంగా కోకాపేటలోని తన నివాసం పరిసరాలను శుభ్రం చేసిన సంగతి తెలిసిందే. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన కుటుంబం, సమాజం సాధ్యమని మంత్రి హరీశ్ రావు అన్నారు. వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా లేకున్నా నీరు చేరి దోమలు వ్యాపించే అవకాశం ఉందన్నారు. దోమల వల్ల వచ్చే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులకు దూరంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ దోమల నివారణకు కృషి చేయాలన్నారు

## పెళ్లాలనే కాదు... అన్నీ మారుస్తాడు

**విజయవాడ :** జనసేన అధినేత పవన్ కల్యాణ్ పెళ్లాలనే కాదు.. పార్టీలను కూడా మారుస్తాడు అంటూ ఓ రేంజ్‌లో ఫైర్ అయ్యారు మంత్రి జోగి రమేష్.. వెంకటపాలెంలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ చరిత్రను తిరగ రాస్తున్నారు.. అమరావతిలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఉండాలంటే చంద్రబాబు సామాజిక సమతుల్యత దెబ్బ తింటుందని అన్నాడు.. కానీ, రాజధానిలో జగన్ 50 వేల మందికి ఇళ్లు కట్టిస్తున్నారు.. పెత్తందార్ల పక్కన పేదలు ఉండకూడదని కోర్టుకు వెళ్లిన వ్యక్తి చంద్రబాబు అంటూ మండిపడ్డారు. కుక్కలకు కూడా సీజన్ ఉంటుంది.. చిత్తకార్తి సమయంలో కుక్కలు కూడా రోడ్డు మీదకు వచ్చి మొరుగుతాయి.. ఇటువంటి చిత్తకార్తి కుక్కలు ఎన్నికల సీజన్ లో రోడ్డు మీదకు వస్తున్నాయి అంటూ మండిపడ్డారు.చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ పై ఓ రేంజ్‌లో విరుచుకుపడ్డారు మంత్రి జోగి రమేష్. చంద్రబాబు ముసలి నక్క , పవన్ కల్యాణ్ పిచ్చికుక్క, పవన్ కల్యాణ్ పెళ్లాలనే కాదు పార్టీలను కూడా మారుస్తాడు అంటూ ఫైర్ అయ్యారు. మార్చటం, తార్చటం పవన్ కల్యాణ్ వెన్నతో పెట్టిన విద్య అన్న ఆయన.. ఢిల్లీలో విగ్గు రాజుతో కలిసి కంపెనీ పెట్టు.. ఏ పార్టీని ఏ పార్టీతో కలపాలో కంపెనీ పెట్టు అంటూ ఎద్దేవా చేశారు. సీఎం జగన్ పేదలకు అన్నం పెడుతున్నాడు.. గూడు కల్పిస్తున్నాడు.. జగన్ ను ఎవరూ టచ్ కూడా చేయలేరన్నారు. మా వెంట్రుక కూడా పీకలేరు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఊరపంది తిరిగినట్లు ఒకడు రోడ్ల పై తిరుగుతున్నాడు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రి జోగి రమేష్.

## చంద్రబాబు, పవన్ తోనా... సేసేమిరా

**తిరుపతి :** పవన్ కల్యాణ్, చంద్రబాబు రాజకీయ ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు.. మునిగిన పడవపై ప్రయాణం చేస్తున్నారు.. మేం పవన్, చంద్రబాబుకు సపోర్ట్ చేయబోమని స్పష్టం చేశారు సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ.. తిరుపతిలోని పద్మావతి పురంలో ఏబీ బర్ధన్ కమ్యూనిటీ భవన్ ను ప్రారంభించిన ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కమ్యూనిస్టుల బలం తగ్గడంతో పార్లమెంటులో ప్రజల సమస్య పరిష్కారం కావడం లేదన్నారు.. మణిపూర్ లో యాభై వేల ఎకరాల భూమిని బీజేపీ ఆదానికి అప్పగించిందని.. గిరిజనులను బ్లాక్ మెయిల్ చేసి, అరాచకాలు చేసి లొంగ దీసుకుంటున్నారని.. పోలీసుల సమక్షంలో కార్గిల్ వీరుడిగా ఉన్న ఓ నాయకుడి భార్య, కుమార్తెను అత్యాచారం చేసి చంపేశారని.. బీజేపీ కుట్రపూరితంగా మణిపూర్ ను మండిస్తుందంటూ సంచలన ఆరోపణలు చేశారు. ఎంతో విలువైన భూమిని కార్పోరేటర్ సంస్థలకు అప్పగిస్తున్నారు..

పార్లమెంటులో 24 మంత్రులపై క్రిమినల్ కేసులు ఉన్నాయి.. బీజేపీ దేశంలో అరాచకాలను సృష్టిస్తుందన్నారు.ఇక, ఏపీ సీఎం వైఎస్ జగన్.. బీజేపీతో కలిసే ఉన్నారని ఆరోపించారు నారాయణ.. మరోవైపు పవన్ కల్యాణ్, టీడీపీ కలిసి రాజకీయం చేయడం మొదలు పెట్టారు.. రాయలసీమ అభివృద్ధికి యాభై కోట్లు ఇస్తానని చెప్పి ఒక్క కోటు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్టు విషయంలోనూ ఏపీ ప్రజలకు బీజేపీ అన్యాయం చేసిందన్న ఆయన.. మునిగిన పడవపై పవన్, చంద్రబాబులు ఉన్నారు.. పవన్, చంద్రబాబులు రాజకీయ ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు.. వారికి మేం ఎప్పుడూ సపోర్ట్ చేయబోమని స్పష్టం చేశారు. బీజేపీతో ఉండాలని ఎవరి ప్రయత్నం చేసినా తెలుగు ప్రజలకు ద్రోహం చేసినవాళ్లే అన్నారు నారాయణ.. ఎన్నికలు షెడ్యూల్ ప్రకటించగానే మా మద్దతు ఎవరికి అనేది ప్రకటిస్తామని వెల్లడించారు.అయితే, కమ్యూనిస్టు పార్టీ.. కమ్యూనిస్టు పార్టీగానే ఉంటుంది.. కమ్యూనిస్టు పార్టీగానే ఎన్నికలలో పోటీ చేస్తాం అని తెలిపారు నారాయణ.. సీపీఐ, సీపీఎం కలిసి ఓ నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. కేంద్రం ఏ బిల్లు ప్రవేశ పెట్టినా ముందు ఓటు వేసేది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీయే అని విమర్శించారు నారాయణ.. బీజేపీ సపోర్టు చేస్తే మైనారిటీలు అంతా తిరిగి వెనక్కి వస్తారని కామెంట్ చేశారు. ఇక, ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే ఏపీలో అధ్వానంగా రోడ్లు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో దొంగలు, అరాచకాలు, దౌర్జన్యం, మాఫియా పెరిగి పోతుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ.

## కేటీఆర్ పుట్టిన రోజు వేడకలు

**హైదరాబాద్ :** తెలంగాణలో క్రేజ్ ఉన్న పొలిటికల్ లీడర్ కల్వకుంట్ల తారకరామారావు. రాష్ట్రానికి పెట్టుబడులు తేవాలన్నా.. ప్రతిపక్షాలపై పంచ్‌లు పేల్చాలన్నా కేటీఆర్ స్టైలే వేరు. ఆయన స్పీచ్‌లు అంతే అట్రాక్టివ్‌గా ఉంటాయి. నేడు ఆయన జన్మదినం సందర్భంగా.. శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ, ఇండియా మాత్రమే కాదు.. జపాన్‌లో సైతం కేటీఆర్ బర్త్ డే వేడుకలు చేస్తున్నారు. అక్కడి అభిమానులు కేక్ కట్ చేసి.. మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. దీంతోపాటు అమెరికా, యూకే, దుబాయిలోనూ పెద్ద ఎత్తున కేటీఆర్ పుట్టినరోజు జరిపారు.
అనాధ పిల్లలకు ల్యాప్ టాప్‌జూలై 24వ తేదీ అంటే ఈరోజు రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ 47వ జన్మదినం. ఈ సందర్భంగా మంత్రి కేటీ రామారావు యూసుఫ్ గూడలోని స్టేట్ హోమ్‌లో 10, 12 తరగతుల్లో ప్రతిభ కనబరిచిన 47 మంది విద్యార్థులకు వ్యక్తిగతంగా చేయూత ఇచ్చారు. 'గిఫ్ట్ ఎ స్మైల్' కింద ప్రొఫెషనల్ కోర్సులు చేస్తున్న మరో 47 మంది పిల్లలకు కూడా మద్దతుగా నిలిచేందుకు సిద్ధమయ్యారు. ట్విట్టర్ వేదికగా తన ప్లాన్ వివరించారు కేటీఆర్. ప్రతీ ఒక విద్యార్థికి ల్యాప్ టాప్ తో పాటు రెండేళ్ల కోచింగ్ ఇప్పిస్తానని ప్రతిజ్ఞ చేశారు. తన పుట్టిన రోజు నాడు ప్రకటనలపై డబ్బు ఖర్చు పెట్టడం కంటే అనాథ పిల్లలకు సాయం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు సూచించారు. తమ కలల సాకారం కోసం నిత్యం పరితపిస్తున్న విద్యార్థులే రాష్ట్ర సంపద అని వెల్లడించారు. తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (శాయి) ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్డులో నీరా కేఫ్ పాయింట్ వద్ద కేక్ ను కట్ చేశారు. అనంతరం సైక్లింగ్ స్పోర్ట్స్ మీట్ ను చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ గారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నీరా కేఫ్ లో.. రాష్ట్ర ప్రభుత్వ వివిధ కార్పొరేషన్ చైర్మన్లు పల్లె రవికుమార్ గౌడ్, దూదిమెట్ల బాలరాజు యాదవ్, బీసీ కమిషన్ సభ్యులు కే. కిషోర్ గౌడ్, అర్జున అవార్డు గ్రహీత అనూప్, మాజీ చైర్మన్ జి. శ్రీనివాస్ యాదవ్, సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి, కార్యదర్శి దత్తాత్రేయ, మర్రి లక్ష్మారెడ్డి, ప్రేమ్ రాజ్, క్రీడాకారులతో కలిసి ఆరోగ్య ప్రదాయిని నీరాను త్రాగారు. నీరాలో ఉన్న ప్రకృతి సిద్ధమైన ఔషధ గుణాలు ఆరోగ్యానికి చాలా మంచివని తెలిపారు. నీరా కిడ్నీ, క్యాన్సర్ వంటి రోగాలు రాకుండా కాపాడుతుందనీ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ వివారించారు.బీఆర్ఎస్ పార్టీ నేత అలిశెట్టి అరవింద్.. మంత్రి కేటీఆర్ కు వినూత్న రీతిలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 12 అడుగుల ఎత్తు 45 అడుగుల వెడల్పు కలిగిన భారీ బస్సుకు ఇరువైపులా మంత్రి కేటీఆర్ సారథ్యంలో సాధించిన విజయాలను వివరిస్తూ రాసి ఉన్న పోస్టర్ ను కట్టారు. టీ హబ్, దుర్గం చెరువు ఫ్లైఓవర్, టీ వర్క్స్, నగరంలోని పలు ఫ్లైఓవర్లను ఇందులో పొందుపరిచారు. ప్రత్యేక ఆకర్షణగా ఏర్పాటు చేసిన ఈ వాహనం పది రోజులపాటు నగరంలోని వివిధ ప్రాంతాలలో సంచరిస్తుంది. మాటల్లో కాదు అతి తక్కువ కాలంలో అభివృద్ధిని చేసి చూపించిన తమ నేత కలకాలం ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ భగవంతుని వేడుకుంటున్నట్లు అలిశెట్టి పేర్కొన్నారు.

## పరుగో... పరుగు

**హైదరాబాద్ :** మరొక మూడు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు తెలంగాణలో రానున్న నేపథ్యంలో ప్రజాప్రతినిధులంతా ఇప్పుడు తమ ఏరియాలో ఉన్న పోలీస్ స్టేషన్ లు , సబ్ డివిజన్ సంబంధించిన పోస్టింగ్ల విషయంలో జాగ్రత్త వహిస్తున్నారు ?గత కొంతకాలంగా వారం రోజుల వ్యవధిలో తెలంగాణలో జరిగిన డిఎస్పీల పోస్టింగులు పొలిటికల్ పోస్టింగులు అనే విమర్శలు వినిపిస్తున్నాయి.వారం రోజుల వ్యవధిలో తెలంగాణ పోలీసు లో 175 మంది డిఎస్పీలకు పోస్టింగ్ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది .. ఇంత హడావుడిగా పోస్టింగులు వేయడం వెనకాల అసలు రీజన్ అంత మరొక మూడు నెలల్లో తెలంగాణలో ఎన్నికలు ఎన్నికలు రావడంమే డిసెంబర్‌లో తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలకు సిద్ధమవుతుండగా.. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలకు అనుసారంగా ఈసీ అభ్యంతరం వ్యక్తం చేయకుండా తమకు నచ్చిన వారి పోస్టింగ్స్ కోసం ఇప్పటినుంచే ప్రజాప్రతినిధులు లెటర్లు ఇస్తున్నారు

దాదాపు తెలంగాణలో ఉన్న అన్ని సబ్ డివిజన్లకు సంబంధించి అన్ని డివిజన్లకు డీఎస్పీలు అంతా కూడా పోస్టింగులు మారిపోయాయి ఈ 175 మంది బదిలీల్లో ఎక్కువ శాతం అనేక నియోజకవర్గాలకు చెందినటువంటి పోస్టింగ్ లిస్టు డిజిపి ఆదేశాలు జారీ చేశారు. ఇవన్నీ కూడా పొలిటికల్ పోస్టింగ్ అనే విమర్శలు వస్తున్నాయి.ఎమ్మెల్యే కన్సన్ లెటర్ ఇస్తేనే పోస్టింగులు ఉన్నాయి..అంటూ పెద్ద ఎత్తున వివాదం ఒకవైపు నడుస్తున్న సమయంలోనే డిఎస్పి లకు పెద్ద ఎత్తున పోస్టింగ్స్ వచ్చాయి ?జిల్లాకు సంబంధించిన ఎమ్మెల్యేలు మంత్రుల సిఫార్సు లెటర్స్ తో చాలా మంది పోస్టింగ్‌లు తీసుకుంటున్నారు? మూడు నెలల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తమకు వచ్చిన వారిని పోస్టింగ్ చేసుకుంటే ఎన్నికల సమయంలో తమకు నచ్చినట్టుగా తాము చెప్పినట్టుగా వింటారనే ఒక ఆశతో ఎమ్మెల్యేలు తమకు నచ్చిన వారికి, తమకు దగ్గర వారికి, తాము ఏ పని చెప్పినా చేస్తామని చెప్పుకునే వారికి ఈ సిఫారసు లేఖలు ఇచ్చి పోస్టింగ్స్ కోసం ట్రై చేస్తున్నారు.

## ఇండోనేషియాలో ఘోర పడవ ప్రమాదం

### -15 మంది మృతి

:ఇండోనేషియాలో ఘోర పడవ ప్రమాదం చోటు చేసుకుంది. సులవేసి ద్వీపం లోని సముద్రంలో పడవ మునిగి 15 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 19 మంది గల్లంతయ్యారు.ఆగ్నేయ సువలేసి ప్రావిన్స్ రాజధాని కేందారీకి దక్షిణంగా 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న మునా ద్వీపం లోని ఒక బే గుండా ఈ నౌక ప్రయాణికుల్ని తీసుకెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో పడవలో 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. అందులో ఆరుగురు ప్రాణాలతో బటయడినట్లు ఏజెన్సీ ఓ ప్రకటనలో తెలిపింది. అర్ధరాత్రి సమయంలో ప్రమాదం సంభవించినట్లు పేర్కొంది. అయితే, ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ప్రమాదం నుంచి బయటపడిన వారు స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు అధికారులు తెలిపారు.

## కలెక్టరేట్‌లో ఉద్రిక్తత

**మచిలీపట్నం** కృష్ణా జిల్లా కలెక్టరేట్ లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామ పంచాయతీలకు కేంద్రం ఇచ్చిన ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం దొంగతనం చేయడాన్ని నిరసిస్తూ ఏపీ పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్రంలోని అన్ని కలెక్టరేట్ల వద్ద నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో ఏపీ పంచాయతీ రాజ్ చాంబర్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్ర ప్రసాద్ సర్పంచ్ లతో కలిసి కృష్ణాజిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన తెలియజేశారు. పంచాయతీ నిధులను తిరిగి చెల్లించాలంటూ జిల్లా కలెక్టర్ ఎదుట బైఠాయించి నిరసన తెలియజేశారు. తమ సమస్యలపై కలెక్టర్ తో సర్పంచ్ లు వాదనకు దిగారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రంగ ప్రవేశం చేసిన పోలీసులు వైవీబీ రాజేంద్ర ప్రసాద్ తో పాటు పలువురు సర్పంచ్ లను అక్కడి నుండి పంపించేశారు. సర్పంచ్ ల పట్ల కలెక్టర్ అనుసరించిన వైఖరిని వైవీబీ రాజ్ంద్ర ప్రసాద్ తీవ్రంగా ఖండించారు

## చెట్లను నాటుతూ పర్యావరణాన్ని భూమాతను కాపాడండి




**నంద్యాల** పచ్చని చెట్టు ప్రగతికి మెట్లు కాలుష్యాన్ని నివారిద్దాం మనల్ని మన చుట్టూ ఉన్నవారిని కాపాడుకుందాం అనే నినాదంతో నంద్యాల రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ 100 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా రైల్వేపోలీసు సిబ్బంది మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని వారు సూచించారు అనంతరం రైల్వే స్టేషన్ పరిధిలో రైల్వే ఇన్స్టిట్యూట్ ఆర్ పి ఎఫ్ బ్యారక్ లో వంద మొక్కలను నాటడం సంతోషంగా ఉందని మొక్కలను నాటడమే కాదు వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు అనంతరం భూమాతకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలోఏఎస్ఐ జి.జయరాములు, ఏఎస్ఐ డి.జనార్దన్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఎం ఎస్ సి బోస్,హెడ్ కానిస్టేబుల్ ఎం దాశరథి, కానిస్టేబుల్ పివిన్ రాజు, డబ్ల్యూ సి అనఖా ఎస్ బి తదితర సిబ్బంది మరియు హెచ్ఐ/ఎన్‌డిఎల్ శ్రీ బి రంగస్వామి వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 30న పీఎస్ఎల్వీ సీ56 ప్రయోగం



**శ్రీహరికోట :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో ప్రయోగానికి సిద్ధమవుతున్నది. ఈ నెల 30న పీఎస్ఎల్వీ సీ56 ప్రయోగం చేపట్టనుంది. ఏపీలోని శ్రీహరికోటలో ఉన్న సతీశ్‌ధవన్ అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి 30న ఉదయం 6.30 గంటలకు సింగపూర్‌కి చెందిన డీఎస్-ఎస్ఏఆర్ ఉపగ్రహంతోపాటు మరో ఆరు శాటిలైట్లను నింగిలోకి పంపనున్నట్టు ఇస్రో సోమవారం వెల్లడించింది. సింగపూర్ ప్రభుత్వ ఏజెన్సీలకు ఉపగ్రహ ఛాయాచిత్రాల అవసరాల నిమిత్తం డీఎస్-ఎస్ఏఆర్‌ను ప్రయోగిస్తున్నారు.డీఎస్ ఎస్ఏఆర్‌తోపాటు టెక్నాలజీ డెమాన్‌స్ట్రేషన్ మైక్రో శాటిలైట్ వెలాక్స్-ఏఎం, ఎక్స్‌పరిమెంటల్ శాటిలైట్ 'ఆర్కేడ్', 3యూ నానోశాటిలైట్ 'స్కూబ్-2', ఐవోటీ కనెక్టివిటీ నానోశాటిలైట్ 'నూలయన్', గలాసియా-2, ఓఆర్బీ-12 స్ట్రైడర్ శాటిలైట్లను కూడా రోదసిలోకి పంపనున్నారు. చంద్రుడిపై పరిశోధనల కోసం ఇస్రో ఇటీవలే చంద్రయాన్-3ని విజయవంతంగా ప్రయోగించిన విషయం తెలిసిందే.

## నల్లమల అడవి ప్రాంతంలో బస్సు, కారు ఢీ

### - ఇద్దరికీ తీవ్ర గాయాలు

**నంద్యాల** నంద్యాల - గిద్దలూరు రోడ్డు మార్గం లోని సర్వ నరసింహ స్వామి ఆలయం సమీపంలో కారు -ఏపీఎస్ ఆర్టీసీ బస్సు ఢీ కొన్నాయి. ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## డీజీపీ కార్యాలయాన్ని ముట్టడించిన కానిస్టేబుల్ అభ్యర్దులు



**హైదరాబాద్** లకడికాపుల్ లోని డీజీపీ కార్యాలయాన్ని కానిస్టేబుల్ అభ్యర్థులు సోమవారం ముట్టడించారు. రోడ్డు పై బైఠాయించడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వారిని పోలీసులు అరెస్టు చేసారు.
ఈనేపథ్యంలో ఇరువురికి తోపులాట, వాగ్వివాదం జరగడంతో ఉద్రిక్తత నెలకొంది. 2022 నోటిఫికేషన్ లో కానిస్టేబుల్ నియామకాల్లో తీసుకువచ్చిన జీవో నెంబర్ 46 రద్దు చేయాలని డిమాండ్ చేసారు. పాత పద్ధతిలో నియమాలను చేపట్టి... గ్రామీణ ప్రాంత విద్యార్థులకు న్యాయం చేయాలని... జీవో 46 వల్ల తీవ్రముగా నష్టపోతామని అన్నారు

## మెట్రో స్టేషన్ నుంచి దూకి వ్యక్తి ఆత్మహత్య

**హైదరాబాద్** కూకట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కె.పి.హెచ్.బి మెట్రో స్టేషన్ లో గత రాత్రి మొదటి అంతస్తు నుండి దూకి ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తలకి తీవ్రగాయాలవ్వటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# సంపాదకీయం

## తటస్థ పార్టీలకు సవాళ్లు

కొద్ది రోజులుగా దేశంలో రాజకీయాలు రెండు ధృవాలుగా మారిపోయాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ను వ్యతిరేకించే పార్టీలన్నీ కొత్తగా "ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇంక్లూజివ్ అలయన్స్ పేరుతో ఒక్క చోటకు చేరాయి. ఈ కూటమికి పోటీగా బీజేపీ కూడా మూలనపడేసిన 'నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ బూజు దులిపి బలప్రదర్శన చేసింది. ఐఎన్డీఐఏ కూటమిలో కాంగ్రెస్ సహా 26 పార్టీలు కనిపించగా, ఎన్డీయేలో బీజేపీ సహా 38 పార్టీలు చేతులుకలిపాయి. దేశంలో ఉన్న రాజకీయ పార్టీలన్నీ అయితే అటు, లేదంటే ఇటు అన్న చందంగా జట్టుకట్టాయి. వచ్చే సార్వత్రిక ఎన్నికల సరళి కూడా దాదాపు అలాగే ఉండేలా కనిపిస్తోంది. బీజేపీకి అనుకూలంగా ఉంటే అటు ఓటు పడుతుంది.. లేదంటే ఐఎన్డీఐఏ కూటమికి ఓటు పడుతుంది అన్నట్టుగా పరిస్థితి మారింది. బైపోలార్ పాలిటిక్స్ మాదిరిగా మారిన ఈ పరిస్థితుల్లోనూ ఏ కూటమిలోనూ లేకుండా సొంతంగా తమ ఉనికి చాటుకుంటున్న తటస్థ రాజకీయ పార్టీలు కొన్ని ఉన్నాయి. అవేమీ చిన్నా చితకా పార్టీలు కూడా కాదు. కొన్ని రాష్ట్రాల్లో అధికారంలో ఉండడమే కాదు, పార్లమెంటులో మొత్తం 91 మంది ఎంపీల సంఖ్యాబలంతో ఏ కూటమిలోనూ లేని 11 రాజకీయ పార్టీలున్నాయి. అంటే దేశంలో ఇండియా, ఎన్డీయే మాత్రమే కాదు, వీటితో సంబంధం లేని తృతీయ శక్తి కూడా ఉందని స్పష్టమవుతోంది. మరి ఆ థర్డ్ ఫోర్స్.. కూటమిగా జట్టు కడతాయా లేక సొంత బలంతో ఎక్కడికక్కడ తమ అస్తిత్వాన్ని, బలాన్ని చాటుకుంటాయా అన్నది ఆసక్తికరంగా మారింది.రెండు ప్రధాన జాతీయ పార్టీల నేతృత్వంలో ఏర్పడ్డ రెండు ప్రధాన కూటములు దేశంలో పరస్పర రాజకీయ యుద్ధ వాతావరణానికి తెరలేపాయి. దేశ ప్రజలకు ఎలాంటి గందరగోళం లేకుండా రెండింటిలో ఏదో ఒకదాన్ని ఎంచుకునే అవకాశాన్ని ముందు పెట్టాయి. మోదీ పాలన నచ్చితే ఎన్డీయే కూటమికి, లేదంటే ఐఎన్డీఐఏ కూటమికి ఓటేసే పరిస్థితిని కల్పించాయి. ఇలాంటప్పుడు ఈ రెండూ కాదు, మూడో ప్రత్యామ్నాయం కూడా ఉందని చెప్పాలంటే ఆ పార్టీలు జాతీయస్థాయిలో బలమైన కూటమిగానైనా జట్టు కట్టి ఉండాలి. ఎన్డీఏ, ఐఎన్డీఐఏలకు ధీటుగా తమ బలాన్ని ప్రదర్శించాలి. కానీ ఈ రెండు కూటములకు సమ దూరం పాటిస్తూ తమ సొంత బలాన్ని చాటుకోవాలని చూస్తున్న ఆ రాజకీయ పార్టీలు ఒక కూటమిగా మాత్రం లేవు. ఎవరికి వారు తమ తమ రాష్ట్రాల్లో తమ పట్టు నిలుపుకుంటే చాలు అన్నట్టుగా ఉన్నాయి. దేశంలోని పార్టీలన్నీ రెండు జట్లుగా విడిపోయిన తరుణంలో ఒంటరిగా ఈ రెండు కూటములను ఎదుర్కోవడం అంత సులభమేమీ కాదు. అసెంబ్లీ ఎన్నికల వరకు తమ పట్టు నిలుపుకోగలిగినా.. లోక్‌సభ ఎన్నికల వరకు వచ్చేసరికి ఈ తృతీయ తటస్థ రాజకీయ పార్టీలకు సవాళ్లు తప్పవని అర్థమవుతోంది. నిజానికి ఈ తరహా సవాళ్లను 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఒడిశాలోని బిజూ జనతా దళ్ అధినేత ఒడిశాలో ఎదుర్కొన్నారు. ఏకకాలంలో జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు అసెంబ్లీలో బీజేడీకి అనుకూలంగా ఓటేసి, పార్లమెంట్ విషయంలో కొంత బీజేపీ వైపు మొగ్గు చూపిన పరిస్థితి కనిపించింది. నేటి భారత రాజకీయాల్లో అపర చాణక్యుడి మాదిరిగా వ్యూహాలు రచించడంతో దిట్టగా పేరు తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు కూడా ఇలాంటి పరిస్థితిని ముందే ఊహించినట్టున్నారు. అందుకే ఏకకాలంలో జరగాల్సిన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలను విడదీసి, ముందే ప్రభుత్వాన్ని రద్దు చేసుకుని మరీ అసెంబ్లీ ఎన్నికలను విడిగా ఎదుర్కొన్నారు. ఆ ఎన్నికల్లో సునాయాసంగా ఘన విజయం సాధించినప్పటికీ, కొద్ది నెలల వ్యవధిలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం జాతీయ పార్టీలతో ప్రతిఘటన ఎదుర్కోక తప్పలేదు. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే ఏకకాలంలో జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఆధిపత్యాన్ని ప్రదర్శించగలిగింది.ఈసారి మాత్రం దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల్లో మోడీకి అనుకూలం లేదంటే వ్యతిరేకం అన్న తరహా పోరుకే ఆస్కారం ఎక్కువగా ఉంది. మోడీకి అనుకూలం, వ్యతిరేకం అన్న పేరుతో ఏకమైన పార్టీలు ఓట్లను సమీకరించుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు ఇప్పటి నుంచే మొదలుపెట్టాయి. ఈ పరిస్థితుల్లో ఈ రెండు కూటముల్లో లేని వైఎస్సార్ కాంగ్రెస్, తెలుగుదేశం , భారత రాష్ట్ర సమితి, బహుజన్ సమాజ్ పార్టీ , బిజూ జనతా దళ్, జనతా దళ్ (సెక్యులర్), శిరోమణి అకాలీదళ్, ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ వంటి పార్టీలు లోక్‌సభ ఎన్నికల్లో తమ పట్టు నిలబెట్టుకోడానికి గట్టిగా శ్రమించాల్సి ఉంటుంది. ఎందుకంటే 2024లో జరగబోయే హై-టెన్షన్ ముఖాముఖీ పోరులో ఈ పార్టీల తటస్థ వైఖరే ప్రతికూలంగా మారవచ్చు.ఆంధ్రప్రదేశ్(వైఎస్సార్సీపీ), తెలంగాణ(బీఆర్ఎస్), ఒడిశా(బీజేడీ) రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలకు లోక్‌సభలో మొత్తం 63 మంది ఎంపీలు ఉన్నారు. అయినప్పటికీ ప్రతిపక్షాల ఐక్య కూటమి ఐఎన్డీఐఏ నుంచి ఆహ్వానం లభించలేదు. ప్రతిపక్ష కూటమిలో ప్రధాన పార్టీగా ఉన్న కాంగ్రెస్ అంటే వ్యతిరేకతే ఈ మూడు పార్టీల్లో కామన్‌గా కనిపించే లక్షణం. కాంగ్రెస్ వ్యతిరేక పార్టీలైనందున ఈ పార్టీలకు కూటమి నుంచి ఆహ్వానం అందలేదు. ప్రతిపక్ష కూటమిలో చేరకపోవడానికి అదొక్కటే కారణం కాదు.రెండున్నర దశాబ్దాలుగా ఒడిశా ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న నవీన్ పట్నాయక్, ఒడిశా రాజకీయాలపై గట్టి పట్టును కొనసాగిస్తూనే కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు కలిగి ఉన్నారు. 2019లో రాజ్యసభలో అశ్విని వైష్ణవ్‌కు మద్దతు ఇవ్వడం ద్వారా బీజేపీతో ఉన్న బలమైన బంధాన్ని ఆయన బహిరంగంగా ప్రదర్శించారు. అయితే రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయ శక్తిగా బలపడితే అదుపు చేయడం కష్టం అన్న సంగతి ఆయనకు తెలుసు. అదే సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ఏమాత్రం సందు దొరకకుండా చేయాలన్న ప్రయత్నం కూడా చేస్తున్నారు. కాంగ్రెస్ బలపడితే మైనారిటీలు ఆ పార్టీ వెంట ఉంటారు. అది బీజేడీకి నష్టం కలిగిస్తుంది. అందుకే కాంగ్రెస్ వ్యతిరేక రాజకీయాలను నవీన్ పట్నాయక్ కొనసాగిస్తున్నారు.తెలంగాణలో బీఆర్ఎస్ పరిస్థితి కూడా దాదాపు అలాగే ఉంది. ఢిల్లీ ఆర్డినెన్స్ విషయంలో కాంగ్రెస్ మాదిరిగానే ఆమ్ ఆద్మీ పార్టీ కు మద్దతుగా బీఆర్ఎస్ నిలిచినప్పటికీ.. రాష్ట్రంలో మాత్రం కాంగ్రెస్‌తోనే ఎక్కువ రాజకీయ వైరం ఉంది. మరోవైపు రాహుల్ గాంధీ తన భారత్ జోడో యాత్రలో బీఆర్ఎస్‌ను బీజేపీ బి-టీమ్‌గా అభివర్ణిస్తూ విమర్శలు చేశారు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్)గా ఉన్న పార్టీ పేరును భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా మార్చి జాతీయస్థాయిలో రాజకీయాలు చేయాలని చూస్తోంది. ఈ పరిస్థితుల్లో ఆ పార్టీ కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమితో కలిసి సాగే అవకాశం ఏ కోశానా లేదు. అలాగని ఎన్డీఏ కూటమికి దగ్గరయ్యే పరిస్థితి కూడా అస్సలు లేదు. ఎన్డీఏ ఏర్పాటైనప్పటి నుంచి ఆ కూటమిలో భాగంగా ఉంటూ వచ్చిన తెలుగుదేశం పార్టీ, ఆ తర్వాతి కాలంలో కూటమి నుంచి బయటికొచ్చిన సందర్భాల్లో సైతం కాంగ్రెస్‌కు దగ్గర కాలేదు. కాంగ్రెస్ వ్యతిరేక పునాదులపై ఏర్పడ్డ తెలుగుదేశం పార్టీ, 2018లో ఎన్డీఏ నుంచి బయటికొచ్చినప్పుడు మాత్రం తొలిసారిగా కాంగ్రెస్‌తో జట్టుకట్టింది. బహుశా ఆ పార్టీకి ఇదే చారిత్రక తప్పిదమై 2019లో ఘోర పరాజయం పాలైంది. ప్రస్తుతం ఎన్డీఏ కూటమిలో తిరిగి చేరేందుకు ఆసక్తి చూపుతున్నప్పటికీ.. బీజేపీ వైపు నుంచి సానుకూలత లేకపోవడంతో ఇప్పటికైతే తటస్థ రాజకీయ పార్టీగానే కొనసాగుతోంది.దక్షిణాదిన కర్ణాటకలోని కొన్ని జిల్లాల్లో గట్టి పట్టున్న జనతాదళ్ (సెక్యులర్) కూడా ప్రస్తుతం తటస్థంగానే ఉన్నప్పటికీ.. ఎన్డీఏలో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. జేడీ(ఎస్) కంచుకోట అయిన దక్షిణ కర్ణాటకలో ఆ పార్టీ ఓట్లను కాంగ్రెస్ చీల్చింది. ఈ పరిస్థితుల్లో అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల శాతంతో పాటు సీట్లూ తగ్గాయి. ఇక ఉనికి కాపాడుకోవడం అనివార్యంగా మారిన పరిస్థితుల్లో ఆ పార్టీ ఎన్డీఏతో జట్టుకట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. .ఏఐఎంఐఎం గతంలో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నప్పటికీ తెలంగాణ ఆవిర్భావం తర్వాత బీఆర్ఎస్‌కు దగ్గరైంది. ముస్లిం వర్గాలకు ప్రాతినిధ్యం వహించే ఈ పార్టీ బీజేపీకి వ్యతిరేకంగా రాజకీయం చేస్తోంది. అయితే కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమికి దక్కాల్సిన ఓట్లను ఎంఐఎం పార్టీ చీల్చి పరోక్షంగా బీజేపీకి సహకరిస్తోందని, ఒకరకంగా చెప్పాలంటే అది బీజేపీ బీ-టీమ్ అని ఎంఐఎంను మిగతా పార్టీలు విమర్శిస్తూ ఉంటాయి.

మొత్తంగా ఏ కూటమిలోనూ లేని ఈ పార్టీల్లో కొన్ని ఎన్నికలు సమీపించే సమయానికి చేరితే ఎన్డీఏలో చేరే అవకాశాలు ఉన్నాయి. మిగతా పార్టీలు తటస్థ వైఖరితో అసెంబ్లీ ఎన్నికల్లో పట్టు నిలబెట్టుకోగలిగినా సరే.. లోక్‌సభ ఎన్నికల్లో ఢీకొట్టడం అంత సులభమేమీ కాదని రాజకీయవర్గాలు విశ్లేషిస్తున్నాయి. నలుగురు నడిచే బాటలో కాకుండా కొత్త మార్గంలో ప్రయాణం ఎన్ని సవాళ్లు విసురుతుందో.. ఈ తటస్థ పార్టీలు కూడా అన్ని సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉంది.

### మంత్రి కేటీఆర్‌కు వినూత్న రీతిలో

## జన్మదిన శుభాకాంక్షలు




**హైదరాబాద్** రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ కు ఆ పార్టీ నేత అలిశెట్టి అరవింద్ వినూత్న రీతిలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 12 అడుగుల ఎత్తు 45 అడుగుల వెడల్పు కలిగిన భారీ బస్సుకు ఇరువైపులా మంత్రి కేటీఆర్ సాధ్యంలో సాధించిన విజయాలను వివరిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. టీ హబ్, దుర్గం చెరువు ఫ్లైఓవర్, టీ వర్క్స్, నగరంలోని పలు ఫ్లైఓవర్లను ఇందులో పొందుపరిచారు. దేశంలోనే తొలిసారి తొలిసారిగా ఈ తరహా శుభాకాంక్షలు తెలిపిన నేతగా అలిశెట్టి చరిత్రలో నిలిచిపోనున్నారు. ప్రత్యేక ఆకర్షణగా ఏర్పాటు చేసిన ఈ వాహనం నేటి ఉదయం 6 గంటల నుంచి పది రోజులపాటు నగరంలోని వివిధ ప్రాంతాలలో సంచరిస్తుంది. మాటల్లో కాదు అతి తక్కువ కాలంలో అభివృద్ధిని చేసి చూపించిన తమ నేత కలకాలం ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ భగవంతుని వేడుకుంటున్నట్లు అలిశెట్టి పేర్కొన్నారు.

### కమాన్ పూర్‌లో

## కేటీఆర్ జన్మదిన వేడుకలు

**కమాన్ పూర్** కమాన్ పూర్ మండల కేంద్రంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు సోమవారం బి ఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.కమాన్ పూర్ మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారకరామారావు జన్మదినం సందర్భంగా మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఒ పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ కమాన్ పూర్ మండలశాఖ ఆధ్వర్యంలో కమాన్ పూర్ స్థానిక బస్ స్టాండ్ వద్ద కేక్ కట్ చేసి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, కమాన్ పూర్ సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, సర్పంచులు నీలం సరిత, బొల్లపల్లి శంకర్ గౌడ్, కమాన్ పూర్ ఎంపిటిసి-1 కోలేటి చంద్రశేఖర్, బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, కమాన్ పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ మహిళాధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, జూలపల్లి ఉపసర్పంచ్ పోల్దాసరి సాయి కుమార్, మహిళ నాయకురాలు భూపెల్లి జ్యోతి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇనగంటి రామారావు, పిట్ల గోపాల్, మల్యాల రాంచంద్రం గౌడ్, పెండ్లి నారాయణ, దామెర సంపత్, గడప కృష్ణమూర్తి, మేడగొని విజయ్ గౌడ్, బోనాల మల్లయ్య, తోట వీరయ్య, జంగపల్లి లక్ష్మణ్, కాస రవి, గొడిశెల స్వామి, అనవేన లక్ష్మీరాజం, అంబటి కనుకయ్య, నక్క శంకర్, ఎలబోయిన రాంమూర్తి, ఇరుగురాల తిరుపతి, నరిగే మల్లేష్, ఆకుల బాపు, భూపెల్లి మల్లేష్, పంతకానీ రవి, జంగపల్లి సది, మట్ట నర్సయ్య, మల్యాల తిరుపతి, చిప్పకుర్తి శ్రీనివాస్, సుంచు శ్రీనివాస్, కడారి మల్లయ్య, మహమ్మద్ మొకీద్, గడ్డం ప్రకాష్, మెరుగు కుమార్, జంగపల్లి రవి, ఐట్ల పవన్ కళ్యాణ్, మబ్బు హరికృష్ణ, గుమ్మడి శ్రీనివాస్, శ్యామ్ లాల్, సత్యనారాయణ, గుంజపడుగు నరేష్, చెన్నోజు చంద్రశేఖర్, జంగపల్లి సంతోష్, గొడిశెల శ్రవణ్, రమేష్ రెడ్డి, దుర్కి కుమార్, సాన సురేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్‌పై .. రాజ్యసభ సస్పెన్షన్ వేటు



**న్యూఢిల్లీ :** ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్‌పై .. రాజ్యసభ వేటు వేసింది. వర్షాకాల సమావేశాలు పూర్తి అయ్యేవరకు ఆయనపై సస్పెన్షన్ విధించింది. ఇవాళ సభ ప్రారంభమైన తర్వాత ఎంపీ సంజయ్ సింగ్ .. వెల్‌లోకి దూసుకువెళ్లి రభస సృష్టించారు. మణిపూర్ అంశంపై చర్చించాలని పట్టుపట్టారు. చైర్మెన్ జగదీప్ ధన్‌కర్ ఆదేశించినా.. ఎంపీ సంజయ్ వెనక్కి వెళ్లలేదు. దీంతో చైర్మెన్ ఆగ్రహానికి గురయ్యారు. సంజయ్‌ను సస్పెండ్ చేస్తూ హౌజ్ లీడర్ పీయూష్ గోయల్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. చైర్మెన్ జగదీప్ ఆ తీర్మానానికి ఓకే చెప్పేశారు.రాజ్యసభలో ప్రశ్నోత్తరాలు జరుగుతున్న సమయంలో.. ఓ ప్రశ్నకు కేంద్ర మంత్రి గజేంద్ర షెకావత్ సమాధానం ఇచ్చారు. అయితే ఆ సమయంలో ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ వెల్‌లోకి దూసుకువెళ్లి నినాదాలు చేశారు. దీంతో చైర్మెన్ జగదీన్ సీరియస్ అయ్యారు. అయినా ఆప్ ఎంపీ వినిపించుకోలేదు. దీంతో ఆయన్ను ఈ సెషన్‌కు సస్పెండ్ చేశారు.

### నరేంద్రమోడీ పాలనలో

## మహిళలకు రక్షణ లేదు

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు యం సుధాకర్ బాబు**

**కర్నూలు** ప్రధాని మోడీ పరిపాలనలో దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు గారు విమర్శించారు సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రికా ప్రకటన విడుదల చేస్తూ సభ్య సమాజం తలదించుకునేలా మణిపూర్లో కొండ ప్రాంతాలలో నివసించే జాతి కుకీ తెగకు చెందిన ఇద్దరు మహిళలను వివస్త్రలను చేసి అడ్డుకోబోయిన తండ్రిని సోదరుని చంపి ఇద్దరు మహిళలను నగ్నంగా వీధుల వెంట నడిపించి పొలాలలోనికి తీసుకొని వెళ్లి సామూహిక అత్యాచారం చేసిన మణిపూర్ లో జరుగుతున్న నరమేధం, హింస, అత్యాచారాలు మహిళలను వివస్త్రలను చేయటం సుమారు 20 చర్చిలను కాల్చడం క్రైస్తవులను హత్యలు చేయడం అనేది రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో వున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ కనుసన్నలలో ఒక పథకం ప్రకారం కొండ ప్రాంతాల్లో నివసించే మైనారిటీ క్రైస్తవ జాతి కుకీ తెగ మీద బీజేపీ ప్రభుత్వం చేస్తున్న దమనకాండ అని సుధాకర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేసారు.

బాహ్య ప్రపంచానికి తెలియకుండా బీజేపీ ప్రభుత్వం గడిచిన 74 రోజులనుండి రాజకీయ లబ్ధి కోసం మైనార్టీల మీద చేస్తున్న బీజేపీ ప్రభుత్వ హత్యలని పేర్కొన్నారు. 35 లక్షలు ప్రజలు వున్న అతి చిన్న రాష్ట్రంలో 74 రోజుల నుండి మారణకాండ జరుగుతుంటే శాంతి భద్రతలు అదుపు చేయలేని బీజేపీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 140 కోట్ల జనాభా వున్న దేశ శాంతిభద్రతలు ఎలా కాపాడగలదో దేశ ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు.

పార్లమెంట్ ఉభయ సభలలో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలు పూర్తి చర్చకు పట్టుబడితే అరగంట చర్చకు మాత్రమే అనుమతి ఇస్తామనడం బీజేపీ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని దీనిమీద కాంగ్రెస్ దేశ వ్యాప్త ఉద్యమం చేస్తుందని, బీజేపీ ప్రభుత్వం, నాయకులు సిగ్గు పడాలని మణిపూర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వాన్ని దేశ ప్రజలు గద్దె దింపే రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు.

## అట్టహాసంగా ప్రారంభమైన 'తెలంగాణ ట్రై క్రీడా వేడుకలు

**హైదరాబాద్ :** రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కె. తారక రామారావు గారి జన్మదినం సందర్భంగా ఈరోజు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ట్రై క్రీడా వేడుకలు నెక్లెస్ రోడ్ వద్ద ఘనంగా ప్రారంభమైనాయి. తదుపరి ఇందిరా పార్కులో రోలర్ స్కేటింగ్ పోటీలను మంత్రి శ్రీనివాస్ గౌడ్, చై?ర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ ప్రారంభించి స్కేటర్లను ఉత్సాహపరిచారు. మధ్యాహ్నం యూసుఫ్‌గూడా, కెవిబిఆర్ ఇండోర్ స్టేడియంలో మహిళల రెజ్లింగ్ పోటీలు ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, గౌరవ కేసీఆర్ గారి అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్ర అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న యూత్ ఐకాన్ కేటీఆర్ గారి జన్మదినం సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించుకోవడం సంతోషకరమని అన్నారు. గత దశాబ్ది కాలం నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాముఖ్యత కల్పించిందని క్రీడారంగ రిజర్వేషన్లు, నియోజకవర్గాల్లో స్టేడియాల నిర్మాణం, అంతర్జాతీయ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, నగదు ప్రోత్సాహకాలు వంటి నిర్ణయాలతో దేశానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని, క్రీడా శాఖ అభివృద్ధిలో మంత్రి కేటీఆర్ గారి ప్రోత్సాహం, సహకారం ఎంతో ఉందని ఆయన తెలిపారు. ఇటీవల విజయవంతంగా నిర్వహించిన 'సీఎం కప్ ' 2023' స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకుపోవడానికి ఈ క్రీడా పోటీలు ఎంతగానో దోహదం చేస్తాయని అన్నారు.ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో సైక్లింగ్ స్కేటింగ్, రెజ్లింగ్ అంశాలలో నిర్వహిస్తున్న ఈ పోటీలకు క్రీడాకారుల నుండి భారీ ఎత్తున స్పందన లభించిందని, యువ క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారని వివరించారు. మానవ సమగ్ర అభివృద్ధి క్రీడా ద్వారానే సాధ్యమవుతుందన్న సందేశాన్ని ఈ క్రీడా పోటీల ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని తెలిపారు. ఈ క్రీడా పోటీల విజయవంతానికి ముందుకు వచ్చిన తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్, తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్, తెలంగాణ ఆమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఐటి పారిశ్రామిక అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర వహిస్తూ ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టడంలో కెటిఆర్ గారి కృషి ఎనలేనిదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ ఛైర్మన్లు పల్లె రవికుమార్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, దూదిమెట్ల బాలరాజు యాదవ్, బిసి కమిషన్ సభ్యుడు కిషోర్ గౌడ్, గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్‌లు అతిథులుగా హాజరైనారు. తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మల్లారెడ్డి, దత్తాత్రేయ వెటర్న్ సైక్లిస్ట్ మర్రి లక్ష్మారెడ్డి, తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ప్రతినిధులు సిహెచ్ సురేష్, నిర్మల్‌సింగ్, రెజ్లింగ్ అసోసియేషన్ ప్రతినిధులు నర్సింగ్‌రావు, డిప్యూటీ డైరెక్టర్ చంద్రారెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రేమ్‌రాజ్, ప్రభుత్వ ఫిజికల్ కళాశాల ప్రిన్సిపల్ రామిరెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ కోచ్‌లు రవీందర్, గోకుల్, జితేందర్, జైపాల్, విజయభాస్కర్, సుధాకర్, శ్రీకాంత్, క్రీడా అధికారులు, క్రీడాభిమానులు, క్రీడా సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నిండు కుండలా ప్రాజెక్టులు

**హైదరాబాద్ :** లంగాణతోపాటు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ నిండుగా మారాయి. ఎక్కడ చూసినా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ముఖ్యంగా కృష్ణా పరీవాహక ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఆలమట్టిలోకి లక్షా 7 వేల 769 క్యూసెక్కులు ప్రవాహం ఉండగా... నీటిమట్టం 54.56 టీఎంసీలకు చేరుకుంది. 6,671 క్యూసెక్కులు దిగువకు విడుదల అవుతున్నాయి. జూరాలకు 41,925 క్యూసెక్కుల ప్రవాహం ఉండగా.. ప్రాజెక్టులో పూర్తిస్థాయి సామర్థ్యం 9.657 టీఎంసీలకు గాను ఆదివారం రోజు 8.75 టీఎంసీల నీటిమట్టం ఉంది. 8,904 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నారాయణపూర్ కు 5,081 క్యూసెక్కుల వరద వస్తోంది.

ప్రాజెక్టు నీటిమట్టం 17.80 టీఎంసీలకు చేరింది. గోదావరి పరీవాహక ప్రాంత ప్రాజెక్టులకూ వరద ప్రవాహాలు పెరిగాయి. శ్రీరామ సాగర్ ప్రాజెక్టుకు లక్షా 21 వేల 8 క్యూసెక్కుల ఇన్ ఫ్లో ఉండగా... 882 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి సామర్థ్యం 90.31 టీఎంసీలకు గాను 6.35 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టుకు 48,475 క్యూసెక్కులు. కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 22,440 క్యూసెక్కుల వరద వస్తోంది. సంగారెడ్డి జిల్లాలోని సింగూరు ప్రాజెక్టుకు ప్రస్తుతం 5,917 క్యూసెక్కుల వరద వస్తుండగా 385 క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తోంది. జలాశయం పూర్తిస్థాయి సామర్థ్యం 29.91 టీఎంసీలు కాగా ప్రస్తుతం 21.04 టీఎంసీలకు చేరుకుంది. మేడిగడ్డ వద్ద లక్ష్మీ బ్యారేజీకి 5,49,210 క్యూసెక్కుల వరద వస్తుండగా... 5.49 లక్షల క్యూసెక్కుల నీటిని 75 గేట్ల ద్వారా వదులుతున్నారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు వద్ద ఆదివారం రోజు ఎగువ, దిగువ జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో విద్యుదుత్పత్తి కొనసాగించారు. ఎగువన ఐదు, దిగువన నాలుగు యూనిట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేశారు. సాయంత్రానికి ఎగువన 175 మెగావాట్లు ఉత్పత్తి చేయగా.. దిగువన 145 మెగావాట్లు ఉత్పత్తి చేసినట్లు జెన్ కో ఎస్ఈ రామ సుబ్బారెడ్డి తెలిపారు. అలాగే తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం అయిన ఆదిలాబాజ్ జిల్లా జైనథ్ మండలం డొల్లార వద్ద 44వ నంబర్ జాతీయ రహదారిపై 14 గంటల పాటు వాహనాల రాకపోకలుకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. దాదాపు దశాబ్దం కాలం తర్వాత 50 అడుగుల ఎత్తు ఉండే వంతెనను తాకుతూ పెన్ గంగా నది ప్రవహించింది. వరద ఉధృతి క్రమంగా పెరగడంతో శనివారం రాత్రి 8 గంటలకు వంతెనపై వాహనాల రాకపోకలను నిలిపి వేశారు.

జైనథ్ తహసీల్దార్ రాఘవేంద్ర రావు, ఎంపీడీఓ గజానన్ రావు, సీఐ నరేష్ కుమార్ లతో కూడిన అధికారుల బృందం రాత్రంతా అక్కడే ఉండి పరిస్థితులను అంచనా వేసింది. ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు ఏర్పడకుండా చర్యలు తీసుకుంది. ఎన్ హెచ్ఐ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ నేతృత్వంలోని అధికారుల బృందం ఆదివారం ఉదయం పెన్ గంగా వంతెనతో పాటు వరద ఉధృతిని పరిశీలించింది.అప్పటి వరకు 5 లక్షల క్యూసెక్కులు ఉన్న వరద ప్రవాహం క్రమంగా తగ్గుముఖం పట్టడంతో ఉదయం 10 గంటలకు వాహనాల రాకపోకలను అనుమతించారు. అప్పటికే ఇటు ఆదిలాబాద్ అటు మహారాష్ట్ర వైపు దాదాపు 20 కిలో మీటర్ల మేర రెండు వరుసల్లో వేల సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రానమ్మ, కలెక్టర్ రాహుల్ రాజ్ పెన్ గంగ వరద ఉధృతితో పాటు ఎగువన ఉన్న చనాఖా-కొరాటా బ్యారేజీ వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. పెన్ గంగ ఉధృతి కారణంగా కలుగుతున్న నష్టాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే తెలిపారు.

# కెసిఆర్ కు ధన్యవాదాలు తెలిపిన తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్



హైదరాబాద్(ప్రశ్న న్యూస్) వంద మంది ఎమ్మార్వోలకు డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించినందుకు గాను తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ నాయకులు సెక్రటేరియట్ లో సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్ ని కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వంగా రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. గౌతమ్ కుమార్, ఉపాధ్యక్షులు కె. నిరంజన్, పి. రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. జనార్దన్ రెడ్డి, శ్రీలత, వెంకన్న, జిల్లాల అధ్యక్షులు రమణ్ రెడ్డి, వెంకటేష్, సుమ లు సీఎం ను కలిసి రెవెన్యూ ఉద్యోగులకు సంబంధించిన అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ముదిరాజు నాయకుల రహస్య భేటీ
## రాబోయే ఎన్నికలే టార్గెట్ గా చర్చలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ముదిరాజ్ కులనేతలు కొంతమంది రహస్యంగా చర్చలు నిర్వహించారు రాష్ట్ర ముదిరాజులంతా బిఆర్ఎస్ పార్టీ కాకుండా గెలిచే పార్టీకి ఓటేయాలని నిర్ణయించినట్లు సమాచారం. అదేవిధంగా ముదిరాజులకు గుర్తించి టికెట్లు ఇచ్చే పార్టీలకే పని చేయాలని ఈటల రాజేందర్ కు పూర్తిస్థాయిలో మద్దతు తెలపాలని ఈ రహస్య భేటీలో చర్చలు జరిగినట్లు సమాచారం. కెసిఆర్ మత్స్యశాఖ చైర్మన్ పదవి ఇచ్చిన బీఆర్ఎస్ పై ముదిరాజుల వ్యతిరేకత పోలేదన్న సమాచారం కెసిఆర్ కు చేరే విధంగా ఈ రహస్య భేటీ జరిగినట్లు తెలుస్తోంది.

# వాటర్ పైప్‌లైన్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ జ్యోతిరెడ్డి



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, 27వ డివిజన్‌లోని గ్రామ కంఠంలో ఉన్న ఎస్సీ కాలనీలో నూతనంగా చేపట్టే 160 ఎం.ఎం. హెచ్.డీ పైప్‌లైన్ పనులను సోమవారం స్థానిక కార్పొరేటర్ ఎల్లంబాయి జ్యోతిరెడ్డి స్థానికులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇక్కడి ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏడాది నుండి కృషి చేస్తున్నామని, రాష్ట్ర ఐటి, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదినోత్సవం రోజున ఈ పైప్‌లైన్ పనులను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. నాడు స్వరాష్ట్ర సాధనకై పోరాడి, నేడు బంగారు తెలంగాణ అభివృద్ధికై నిరంతరం పాటుపడుతున్న యువనాయకుడు, జననేత, తండ్రికి తగ్గ తనయుడు మన రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అని కొనియాడుతూ, హృదయ పూర్వక జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, మేయర్, కమిషనర్, వాటర్ బోర్డు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, భండారి లేఔట్ సంక్షేమ సంఘం(బి.ఎల్.ఎస్.ఎస్)అధ్యక్షులు ఎల్లంబాయి నర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ తాతినేని లక్ష్మి కాంతారావు, జనరల్ సెక్రటరీ, బీ.ఆర్.ఎస్ 27వ డివిజన్ అధ్యక్షుడు పువ్వాడ విజయ రవింద్రబాబు, హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్.ఎస్.బీ. నిజాంపేట్ అధికారి సాయిరాంరెడ్డి, కాలనీ వాసులు అబ్బులు, జయకర్ తదితలురు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి ఫ్లైఓవర్ పై డివైడర్ ను ఢీకొని యువకుడు మృతి



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) గచ్చిబౌలి బయో డైవర్సిటీ ఫ్లైఓవర్‌పై సోమవారం తెల్ల వారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. ఫ్లై ఓవర్ పైనుంచి కిందపడి బైకర్ మృతి చెందాడు. రాయదుర్గం నుంచి మాదాపూర్ వెళ్తున్న యువకులు మితిమీరిన వేగంతో డివైడర్‌ను ఢీకొని మరో ఫ్లైఓవర్‌పై పడ్డారు.

ఈ ఘటనలో ఒకరు అక్కడి కక్కడే దుర్మరణం చెందగా.. మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించారు. మృతుడు గచ్చిబౌలిలో నివాసం ఉంటున్న మధు (25)గా గుర్తించారు.
మితిమీరిన వేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు. సీసీ ఫుటేజీ పరిశీలిస్తున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కేకేసి చైర్మన్ గా సమీర్ కౌశల్
### -కార్మికుల సమస్యలు పై నిరంతర పోరాటం చేస్తా సమీర్ కౌశల్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర అసంఘటిత రంగ కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ కమిటీ (కేకేసి) చైర్మన్ గా కౌశల్ సమీర్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గాంధీభవన్ ప్రకాశం హాలలో నిర్వహించిన సమావేశంలో ఈ నియామకపత్రాన్ని అఖిల భారత్ అసంఘటిత కార్మికుల, ఉద్యోగుల కాంగ్రెస్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఉదిత్ రాజ్ అందజేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్ రావ్ ఠాక్రే , ఏఐసీసీ కార్యదర్శులు రోహిత్ చౌదరి , మన్సూర్ అలీఖాన్ తదితరులు నియామక పత్ర నందించినరు ఈ సందర్భంగా సమీర్ కౌశల్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అసంఘటితరంగా కార్మిక కాంగ్రెస్ కమిటీ చైర్మన్ గా నియమించిన నాయకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అసంఘటిత రంగంలో మగ్గిపోతున్న కార్మికులకు ఉద్యోగ, ఉపాధి భద్రత కరువయిందని తీవ్ర వేదన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కార్మికుల ప్రయోజనాలు కాపాడే విధంగా విధివిధానాలు పొందుపరుస్తామన్నారు. భవిష్యత్ కార్యాచరణ రూపొందించి కార్మికుల హక్కుల కోసం పోరాటం చేస్తామన్నారు.ఈ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు చట్టపరంగా సరైన రక్షణ చర్యలు ప్రభుత్వం తీసుకోవడం లేదని విచార వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతన సవరణ జరగ లేదని దీంతో కార్మికులు ఆకలితో అలమటిస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కార్మిక చట్టాలపై ఇంతవరకు సమీక్ష జరపలేదన్నారు. నెల రోజులు కష్టించి పని చేసే కార్మికునికి 12000 లోపే వేత్తనం ఉండడం విచారకరమన్నారు. నిత్యవసర సరుకులు, రవాణా, విద్య వైద్యం అందనంత ఎత్తులో ఉందని వేతనాలు మాత్రం ఆదా పాతాళంలో ఉన్నాయని ఇది ఎంత మాత్రం శ్రేయస్కారం కాదన్నారు. ప్రభుత్వం ఆసంఘటితంగా కార్మికుల జీవితాలను గాలికి వదిలేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతన సవరణ చేస్తామన్నారు. పెట్టుబడుదారులకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వం కార్మికులకు పట్టించుకోవడంలేదని ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తానన్నారు.

# పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కేటీఆర్: పద్మావతి డిపి రెడ్డి



అంబర్ పేట (ప్రశ్న న్యూస్) భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా బాగ్ అంబర్ పేట మాజీ కార్పొరేటర్ పద్మావతి డిపి రెడ్డి ఆధ్వర్యంలో పారిశుద్ధ సిబ్బందితో కలిసి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.అంబర్ పేట జిహెచ్ఎంసి స్విమ్మింగ్ పూల్ ఆడిటోరియంలో కేక్ కట్ చేసి పారిశుద్ధ కార్మికులకు టిఫిన్ బాక్స్ లను అందజేశారు.ఈ సందర్భంగా గోల్నాక డివిజన్లోని సయోధ్య వారికి జీవనోపాధి కల్పించడంతో పాటు వారు జూట్ బ్యాగులు, యూనిఫామ్ లు, కొట్టేందుకు కుట్టుమిషన్లను స్థానిక మహిళలకు పద్మావతి డిపి రెడ్డి కేటీఆర్ జన్మదిన సందర్భంగా వారికి అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కేటీఆర్ అని తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రం సాధించడంలో కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో భారస రాష్ట్ర నాయకులు దుర్గ ప్రసాద్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, జమీల్, హబీబ్, ఎంఎస్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, శ్రీనివాస్, అంజి, గోపి, హేమంత్, ర్వియాజ్,అనసూయ,వాణి, నిర్మల, మీనా,లక్ష్మి, మల్లీశ్వరి, ఎస్ ఎఫ్ ఏ ఉమేష్, హరినాథ్, భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

# దైవ నామస్మరణ చేయండి మానసిక ప్రశాంతత పొందండి

**: కక్కిరేణి చేతన**



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) భగవత్ గీత పారాయణం కార్యక్రమం పూనమ్ భవన్ లో రాజస్థానీ మార్వాడి కమిటీ ఆధ్వర్యంలో ఏడు రోజుల కార్యక్రమం కోసం ఊరపోచమ్మ దేవాలయం నుండి గోకుల నగర్, పూనమ్ భవన్, నెహ్రూ నగర్ వరకు ర్యాలీ ని నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా హబ్సిగూడ కార్పొరేటర్ బిజెపి జిహెచ్ఎంసి ఫ్లోర్ కార్యదర్శి కక్కిరేణి చేతన హరీష్ విచ్చేసి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతిరోజు మధ్యాహ్నం రెండు గంటల నుండి రాత్రి ఎనిమిది గంటల వరకు వారం రోజులు సామూహిక భగవత్ గీత పారాయణం నిర్వహించడం జరుగుతుంది కావున అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని గీతా పారాయణం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కక్కిరేణి హరీష్, మార్వాడీ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా వికలాంగునికి బైక్ పంపిణి చేసిన బండారి లక్ష్మారెడ్డి




కాప్రా (ప్రశ్న న్యూస్) రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా వికలాంగునికి వాహనాన్ని ఇచ్చిన బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బి ఎల్ అర్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మెడిసిన్ చదివే పేద విద్యార్థినులకు ఉచితంగా ఫీజు కట్టే క్రమంలో మల్లాపూర్ డివిజన్ కి చెందిన ఆటో డ్రైవర్ నరసింహా కూతురు గీతాంజలికి ఫీజు కట్టే క్రమంలో వారి ఇంటికి వచ్చిన సుభాష్ నగర్ కి చెందిన వికలాంగుడు వేముల రమేశ్ (37)నడవడానికి ఇబ్బంది పడుతున్న అని బండి ఇప్పిస్తే పని చేసుకోవడానికి వీలు ఉంటుంది అని అడగడంతో వెంటనే స్పందించిన ఆయన తో పాటు నియోజకవర్గంలో ఇలాంటి పరిస్థితులు ఎదుర్కొంటున్న వారికి ఆసరాగా బి ఎల్ ఆర్ 10 బైకులను బుక్ చేయగా మొదటి బైక్ ని తెలంగాణ ఉద్యమంలో కదం తొక్కి, రాష్ట్ర అభివృద్ధిలో ఐటీ, పురపాలక, పరిశ్రమల శాఖ మంత్రిగా తన మార్క్ చూపిస్తూ, దేశం హర్షించే నేతగా, రాష్ట్రం మెచ్చిన నాయకునిగా జన నీరాజనాలు అందుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా పంపిణీ చేయడం జరిగింది. వికలాంగుడు వేముల రమేశ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి ఇబ్బంది పడుతున్న కానీ ఏ నాయకుడు కూడా నన్ను ఆదుకోలేదు కానీ మంచి మనసున్న మారాజు బండారి లక్ష్మారెడ్డి స్వంత నిధులతో బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 1,30,000 (లక్ష 30 వేల రూపాయలు)తో బండి ఇచ్చిన బి ఎల్ ఆర్ కు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ మల్లేష్ యాదవ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జేన్ శేఖర్,మల్లాపూర్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ కటార్ల భాస్కర్,బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, బిఎల్ఆర్ అభిమానులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈటెల రాజేందర్ కు బిసి, ఎంబిసి కుల సంఘాల సత్కారం




బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సంగెం సూర్యారావు, కార్యనిర్వాక అధ్యక్షురాలు నాగ పరిమళ వెల్లడి

హైదరాబాద్( ప్రశ్న న్యూస్) భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ నియమితులైన హుజురాబాద్ శాసనసభ్యులు ఈటల రాజేందర్ ను బీసీ, ఎంబీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 26న (బుధవారం)ఘనంగా సత్కరించనున్నట్లు బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సంగెం సూర్యారావు, కార్యనిర్వాక అధ్యక్షురాలు నాగ పరిమళ లు తెలిపారు. ఈమేరకు సోమవారం సోమజిగూడా ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పక్షపాతి అయిన ఈటెల రాజేందర్ మంత్రిగా, అసెంబ్లీలో ఎల్పీ నాయకునిగా పనిచేసి, 6 సార్లు శాసనసభ్యునిగా ప్రజల ఆశీర్వాదం పొంది నిస్వార్థంగా ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీల నేతలు అగ్రకులాలకు చెందిన వారి ఉన్నారని భారతీయ జనతా పార్టీ అధిష్టానం ఈటెల రాజేందర్ ను ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ నియమించడం రాష్ట్రంలో ఉన్న బీసీలు గర్వపడాల్సిన అంశం అన్నారు. అందుకే బీసీ సమాజ్ ఈటల రాజేందర్ ను ఘనంగా సత్కరించేందుకు నిర్ణయించిందని తెలిపారు. బుధవారం నాగోల్ లోని శుభం కన్వెన్షన్ లో ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి బీసీ, ఎంబీసీ ల నుంచి 100 కు పైగా కుల సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నారని రాష్ట్రం నలుమూలల నుంచి బిసి, ఎంబిసి నేతలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిసంగెం సూర్యారావు, నాగ పరిమళ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో యువజన సంగం అధ్యక్షులు పెద్దబుద్దుల సతీష్ సాగర్ ,తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మదిన సందర్భంగా నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ



ఎల్ బి నగర్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ,ఐటీ శాఖా మంత్రి వర్యులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదినం సందర్బంగా చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి ఆద్వర్యంలో చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్యఅతిథులుగా ఎల్బీనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ , కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ ,జీహెచ్ఎంసి మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వజీర్ ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథులుగా పాల్గొని కేక్ కట్ చేసి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి జి హెచ్ యం సి పారిశుద్య కార్మికులకు నిరుపేద మహిళలకు చీరలు , పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్బంగా రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ మన ప్రియతమ నాయకులు కేటీఆర్ ఉన్నత విద్యావంతుడని, ఐటీ శాఖామంత్రిగా హైదరాబాద్ కు కంపెనీలు వచ్చేటట్లు కృషిచేస్తున్నారని,తెలంగాణ ముఖ్యమంత్రి అవుతారని,రాబోయే రోజులలో దేశ రాజకీయాలలో కూడ కీలకపాత్రవహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పులిపాటి త్రివేది , చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అద్యక్షులు పవన్ , గట్టు శ్రీనివాస్ , సుదర్శన్ రెడ్డి , విజయరంగా ,కృష్ణమూర్తి గౌడ్ , తిరుమలరెడ్డి , శోభారాణి , పావని , రమణారెడ్డి , వీరన్న యాదవ్ , ప్రభాకర్ రావు , జి.శ్రీనివాస్ , అనిత , పిట్టల అంజయ్య ,దండు నిరంజన్, నరహరి , సంగీత , సరిత తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మదినం వేడుకలు



ఎల్ బి నగర్ (ప్రశ్న న్యూస్) బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా గడ్డిఅన్నారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పుట్టిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, బిచేనేపల్లీ వెంకటేశ్వరరావు, రమేశ్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు బబ్బురి ఆనంద్ గౌడ్, రమణ రెడ్డి, బాలసుందరం, పడిదమ్ కృష్ణ రెడ్డి, కృష్ణ, ప్రదీప్ గౌడ్, విక్కీ గౌడ్, బుచ్చయ్య,నాగరాజు,యద శంకర్,సమ్మురాములు, యాది రెడ్డి,నారాయణ, మల్లిక, శైలజ, విజయలక్ష్మి, పరమేశ్వరీ, అరుంధతి, లక్ష్మీ, వాని, నాగమణి,పద్మ, ఉష,ఉమ, రజిత,వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ పేరిట కెసిఆర్ దగా



సనత్ నగర్(ప్రశ్న న్యూస్) పేద, మధ్యతరగతి ప్రజలకు అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ 25వ తేదీ నాడు ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన మహాధర్నాకు కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపునిచ్చిన నేపత్యంలో సనత్ నగర్ అసెంబ్లీ లోని సనత్ నగర్, అమీర్పేట్, బన్సిలాల్ పెట్, మొండా , రాంగోపాల్ పేట్, బేగం పేట్ లలో అర్హులైన వారి వద్దనుండి డబుల్ బెడ్రూం ఇళ్ళ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్న కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు. మహాధర్నాకు ప్రతీ ఒక్కరం హాజరై పేదల పక్షాన నిలబడి పేద ప్రజలకు డబుల్ బెడ్రూం లు ఇవ్వాలని ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకోద్దాం అని శివాజీ నగర్ , సనత్నగర్ డివిజన్లో బీజేపీ సనత్నగర్ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి అశ్విని ఆధ్వర్యంలో ఇంటింటికి వెల్లి ప్రచారం నిర్వహించిన బీజేపీ నాయకులు ఎల్ నర్సింగరావు, శ్రీశైలం గౌడ్, ఆకుల మహేష్, క్రాంతి, లక్ష్మీనారాయణ,రాకేష్ గౌడ్, చంద్ర కుమార్, నరేష్, సరితా, సుబ్బారావు శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్, మాధవీ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి వీఆర్ఏ ల క్షీరాభిషేకం ఆనందోస్తాహాల్లో గ్రామ సహాయకులు



మంథని( ప్రశ్న న్యూస్) వీఆర్ఏలను ఉద్యోగాల్లో క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా మంథని మండల గ్రామ సహాయకులు మంథని ప్రధాన చౌరస్తా అంబేద్కర్ చౌక్ లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీరటి, మస్కూరు, లష్కర్ వంటి కాలం చెల్లిన పేర్లతో పిలువబడుతూ, భూస్వామ్య వ్యవస్థకు చిహ్నాలుగా మిగిలిన వీఆర్ఏ వ్యవస్థను శాశ్వతంగా రద్దు చేస్తూ ముఖ్యమంత్రి చారిత్రక నిర్ణయం తీసుకున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వీఆర్ఏలు గా పనిచేస్తున్న సిబ్బందిని రెవెన్యూ శాఖలో సూపర్ న్యూమరరీ పోస్టుల్లో క్రమబద్ధీకరించనున్నట్టు తెలిపిన సిఎం కు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రుల సబ్ కమిటీ సిఫారసుల మేరకు, నిబంధనలను అనుసరించి వీఆర్ఏల అర్హతల ప్రకారం, మున్సిపాలిటీ, మిషన్ భగీరథ, ఇరిగేషన్ తదితర శాఖల్లో సర్దుబాటు చేస్తూ వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మినెంట్ చేస్తున్నామని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ప్రకటించడంతో గ్రామ సహాయకులు ఆనందోత్సవాలు వెల్లివిరిశాయి.ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను సోమవారం నాడు విడుదల చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని సిఎం ఆదేశించడంతో వీఆర్ఏలు తమ కళా నెరవేరినందుకు సంబరాలు జరుపుకున్నారు. సామాజిక పరిణామ క్రమంలో మార్పులకనుగుణంగా, ప్రజల అవసరాలను అనుసరించి పాలకులు నిర్ణయం తీసుకోవలసి ఉంటుందని, కాలానుగుణంగా కనుమరుగవుతున్న వృత్తుల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యామ్నాయంగా ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు స్పష్టం చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఇదే రాష్ట్ర ప్రభుత్వ విధానమని, ఈ విధానాన్ని అనుసరించే వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేస్తున్నామని సిఎం వివరించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు.కాగా...మస్కూరు తదితర పేర్లతో తమను తరతరాలుగా వెంటాడుతున్న సామాజిక వివక్షతో కూడిన విధుల నుంచి తమకు విముక్తి కల్పించి, ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మినెంట్ చేసి, తమ ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మీకెంతో రుణపడి ఉంటామని వీఆర్ఏ జేఏసీ నేతలు సీఎం కేసీఆర్ గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, తిరుపతి, కుమారస్వామి,గట్టయ్య, రాజేందర్, రాజశేఖర్, సందీప్ ,రాజ్ కుమార్, గట్టమ్మ , కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు పక్కా ఇల్లు మంజూరు చేయాలి : పోట్ల నాగేశ్వరరావు





కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) ఇళ్ళు కూలిపోయి ఇబ్బంది పడుతున్న బాధిత దళితులకు ఇంటి నిర్మాణం కోసం 3లక్షలతో పాటు, దళిత బంధు ఇచ్చి ఎమ్మెల్యే వనమా తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు మాజీ ఎమ్మెల్సీ, టీపీసీసీ ఉపాధ్యాక్షులు పోట్ల నాగేశ్వరరావు. పాత కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో 35 సంవత్సరాల క్రితం దళితులకు కేటాయించిన ఇందిరమ్మ ఇళ్లు నేడు శిథిలావస్థకు చేరుకున్నాయని గత సంవత్సరం ఇదే వర్షాకాలంలో అనేక ఇళ్ళు కూలిపోయి నష్టపోయిన దళితులకి స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు డబల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఇస్తానని హామీ ఇచ్చి సంవత్సర కాలం గడుస్తున్న నేటికీ వారికి ఎలాంటి ఇళ్ళు ఇవ్వలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సొంత ఇంటి నిర్మాణానికి మూడు లక్షల ఇస్తున్నట్టు హామీ ఇచ్చిన్నప్పటికి నియోజకవర్గంలో ఎవరికీ ఒక్క రూపాయలు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యేకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే వారికి దళిత బంధుతో పాటుగా డబల్ బెడ్ రూమ్ కేటాయించాలని కాంగ్రెస్ పక్షాన డిమాండ్ చేశారు. అక్కడున్నటువంటి ప్రజల ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకువెల్లి పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తామని లేని పక్షంలో తెలంగాణ శాసనసభాపక్ష నాయకులు మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెల్లి సమస్యని పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ఎస్ఎల్ కన్వీనర్ జె బి శౌరి, జిల్లా నాయకులు అల్లాడి నరసింహారావు, కొత్తగూడెం నియోజకవర్గ నాయకులు మహమ్మద్ గౌస్, మేకల ప్రకాష్ రావు, గాండ్ల సురేష్, మందా హనుమంతు, కుసపాటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్థ రాజకీయ నాయకుడు పనకంటి కిషన్ రావు



మంథని( ప్రశ్న న్యూస్ ) ముఖ్యమంత్రి,ప్రధాన మంత్రి స్థాయిలలో తన మాట చెల్లుబాటు అయినప్పటికీ డబ్బు మూటలకు, స్వార్థపు పబ్బాలకు తావీయని త్యాగ మూర్తి పనకంటి కిషన్ రావు అని కొండేల మారుతి శ్లాఘించారు. మంథని క్రియాశీలక రాజకీయాలలో భీష్మాచారులుగా విఖ్యాత మైన కిషన్ రావు 96వ జయంతి మంథని విద్యార్థి యువత నిర్వహించింది. స్థానిక మంథని విద్యార్థి యువత కార్యాలయంలో సోమవారం కొనసాగిన జయంతి కార్యక్రమంలో పనకంటి కిషన్ రావు రాజకీయ ప్రస్థానం,స్వాతంత్ర్య సమర యోధుడిగా, సోషలిస్టు నేతగా ఆయన జీవనశైలి గురించి వక్తలు ప్రశంసిస్తూ ప్రసంగించారు. మంథని పంచాయతీ సమితి అధ్యక్షులుగా నాలుగు పర్యాయాలు అవిభక్త కరీంనగర్ జిల్లా పరిషత్ అధ్యక్షులుగా చేసిన సేవలు బహూళ ప్రశంసనీయమని పలువురు విభిన్న అంశాలను ప్రస్తావించారు. పివి నరసింహారావు సహాచర మిత్రుడుగా అత్యంత ఆప్తుడిగా జగమెరిగిన కిషన్ రావు స్మృత్యర్థంగా తగు రీతిలో నామకరణం అలాగే నిర్మాణాలను చేపట్టే క్రియశీలక అంశాలలో తగు భాద్యతలు మోస్తామని కొండేల మారుతి ప్రకటించారు. కిషన్ రావు జీవన స్రవంతి ప్రస్తావించిన వారిలో బిజేపి నాయకులు కొండపాక సత్యప్రకాశ్,బి ఆర్ ఎస్ నాయకులు రామడుగు మారుతి రావు,తాటి బుచ్చన్న గౌడ్, ఆర్ఆర్ మీడియా ఎం డి మేడగోనీ రాజమౌళి గౌడ్ మైనారిటీ నాయకులు షరీఫోద్దీన్ విశ్రాంత గెజిటెడ్ హెచ్ యం మాడిశెట్టి శ్యాంసుందర్, మధుర గాయకులు చిన్నబాపు ,కాంగ్రెసు నాయకులు టక్కెగారి కిట్టన్నలు పాల్గొన్నారు. కాగా స్వర్గీయ పనకంటి కిషన్ రావు తనయుడు పనకంటి చంద్రశేఖర్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## పోతురాజు రవి ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు






కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) తెలంగాణా రాష్ట్ర ఐటీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా కొత్తగూడెం పట్టణ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు పోతురాజు రవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మొక్కలు నాటిన అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా పోతురాజు రవి మాట్లాడుతూ తెలంగాణ సాధించినప్పటి నుండి రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించినటువంటి కేటీఆర్ కు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో ఐటీ రంగ బలోపేతానికి కృషి చేస్తూ, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన్ని స్ఫూర్తిగా తీసుకొని అడుగుజాడల్లో ముందుకు సాగుతామన్నారు. రానున్న రోజులలో మరిన్ని ఉన్నత పదవులు సాధించి, వారు ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ , సందీప్, షారుఖ్, సునీల్, కుమార్, వెంకటేష్, సంతోష్, ఈశ్వర్, సునీల్, అఖిల్, పవన్, దేవా, పవన్, డీజే నవీన్, సాయి, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## యువతరానికి ఆదర్శప్రాయుడు కేటీఆర్ బొమ్మిడి శ్రీకాంత్

### చుంచుపల్లి మండలంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన సంబరాలు



చుంచుపల్లి (ప్రశ్న న్యూస్) తెలంగాణ అభివృద్ధికై శ్రమిస్తున్న అవిశ్రాంత శ్రామికుడు, తండ్రికి తగ్గ తనయుడు, ప్రజా సేవకుడు కేటీఆర్ అని బిఆర్ఎస్ పార్టీ చుంచుపల్లి మండల జనరల్ సెక్రటరీ బొమ్మిడి శ్రీకాంత్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా సోమవారం బొమ్మిడి శ్రీకాంత్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి బర్త్ డే కేక్ కట్ చేశారు. తన జన్మదినం సందర్భంగా వృధా ఖర్చులు పెట్టకుండా పేదలకు సేవ చేయాలని, మొక్కలు నాటాలని కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మొక్కలు నాటి జన్మదిన శుభాకాంక్షలు తెలువుతున్నట్లు తెలిపారు. మండలం కేంద్రంతో పాటు పలు చోట్ల పెద్ద ఎత్తున రామన్న జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు పండ్లు అందజేశారు. పలు చోట్ల మొక్కలు నాటారు. మరి జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం బిఆర్ఎస్ కార్యకర్తల ఇంట్లో పెద్ద పండగ లాంటిదన్నారు. రామన్న జన్మదిన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలన్నారు. ఈ జన్మదిన వేడుకల్లో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ దిండిగల్ రాజేందర్, చుంచుపల్లి ఎంపీపీ బాదావత్ శాంతి, కో ఆప్షన్ సభ్యులు ఆరిఫ్ ఖాన్, డైరెక్టర్ ఖయ్యుం, బిఆర్ఎస్ నాయకులు పెయింటర్ రాజేష్, రాజు గౌడ్, కనుకుంట్ల రవి, రామారావు, జల్లి కిరణ్, రమేష్, అఫ్జల్, మాలోతు రాజా, బాదావత్ శ్రీకాంత్, కుమారస్వామి, వెంకటేశ్వర్లు, గోవిందు, రామన్, కిట్టు, సాయి, పవన్, కర్ర సాయి, బాలరాజ్, వెంకట సాయి, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



మంథని( ప్రశ్న న్యూస్ ) రాష్ట్ర పురపాలక ఐటీ శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల రామారావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. సోమవారం మంథనిలోని రాజగృహాలో జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు మంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం,సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తోందని, రాష్ట్రాన్ని ఐటీ రంగంలో ముందుకు తీసుకెళ్తున్న ఘనత మంత్రి కేటీఆర్దేనన్నారు. తండ్రికి తగిన తనయుడిగా రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని వారు అన్నారు. రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి కేటీఆర్ అని, ఆయన పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండటంతో పాటు అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పట్టణ యూత్ అధ్యక్షుడు కొట్టె రమేష్, పట్టణ అధ్యక్షుడు బత్తుల సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల గట్టయ్య, కౌన్సిలర్లు వీకే రవి, కుర్ర లింగయ్య, గర్రెపల్లి సత్యం, సమ్మయ్య,సీపతి బానయ్య, కో ఆప్షన్ సభ్యుడు ఎస్కే యాకూబ్, నాయకులు అక్కపాక సంపత్, ఎంఎస్ రెడ్డి, మంథని లక్ష్మణ్, అశోక్, సత్యనారాయణ, సుల్తాన్ ఆసిఫ్ఖాన్, బెజ్జింకి డిగంబర్, ఇర్ఫాన్, పొట్ట శ్రీకాంత్, వేముల సమ్మయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత నోట్ బుక్కులు పంపిణీ

**కోరుట్ల** పట్టణంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆదర్శ మోటార్స్, ఆదర్శ గ్రూప్స్అధినేత బూరుగు సత్యనారాయణ గౌడ్ ఉచితంనోట్ బుక్కులను పంపిణీ చేశారు.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించడంలో భాగంగా సేవా దృక్పథంతో సుమారు 120 విద్యార్థులకు ఒక్కక్కరికి 8 నోట్ బుక్కులు చొప్పున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ మోటార్స్ ఆదర్శ గ్రూప్స్ అధినేత బురుగు సత్యనారాయణ గౌడ్, పడాల నారాయణ గౌడ్, తాటికొండ ప్రవీణ్ ,బొల్లపెల్లి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జి భూపతి, ఉపాధ్యాయులు సలామోద్దీన్, కృష్ణమోహన్, సంతోష్ రెడ్డి, అక్బర్ ,శశిదర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన యూనిట్లను త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలి

**జగిత్యాల** ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన యూనిట్లను త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా అన్నారు.సోమవారం రోజున సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను దళిత బంధు, ఎస్సీ, బి.సి, మైనారిటీ పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల యూనిట్లను వెంటనే గ్రౌండింగ్ చేయాలని అన్నారు. రెండవ విడుత గొర్రెల యూనిట్లను గ్రౌండింగ్ చేసి, అవసరమైన నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ద్వారా లక్ష రూపాయల యూనిట్లను గ్రౌండింగ్ చేయలని అన్నారు. ఇటీవల మైనారిటీలకు ముఖ్యమంత్రి ప్రకటించిన లక్ష రూపాయల యూనిట్ కు ప్రభుత్వం త్వరలో విధి విధానాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. దళిత బంధు కింద నియోజకవర్గానికి 1,100 చొప్పున లబ్ధిదారుల ఎంపిక ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంపిక చేయాలని సూచించారు. అవసరమైన భూముల కేటాయింపుపై ఆర్డిఒలు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుత వర్షాకాలం సీజన్ లో వ్యాధులు ప్రబలకుండా పంచాయతి, మున్సిపల్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండి పారిశుధ్య కార్యక్రమాలు, నీటి నిల్వలు లేకుండా సరిచేయాలని అన్నారు. ఫాగింగ్, రసాయనాల పిచికారి నిరంతరం కొనసాగించాలని అన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, భోజనానికి ముందు చేతులు శుభ్రపరుచునే పద్ధతిని ఆయా విద్యాసంస్థల అధికారులు, యాజమాన్యం వివరించాలని అన్నారు. హరిత హారం కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారులకు కేటాయించిన లక్ష్యాలలో మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. జిల్లాలో వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయని, మొక్కలు నాటడానికి సరైన సమయమని అన్నారు.

## ఎం వి ఎల్ క్రికెట్ టోర్నమెంట్లో ఎఫ్ సి సి శంషాబాద్ ఘన విజయం

శంషాబాద్( ప్రశ్న న్యూస్) ఎం వి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ లో ఎఫ్ సి సి శంషాబాద్ ఘన విజయం సాధించింది. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి ఎం పి ఎస్ క్రికెట్ మైదానం లో సోమవారము ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠగా సాగింది. ఈ మ్యాచ్ లో ఎఫ్ సి సి శంషాబాద్ 109 పరుగులతో విజయం సాధించి విజేతగా నిలిచారు. టీం కెప్టెన్ ఎం. శివారెడ్డి ఆధ్వర్యంలో టోర్నమెంట్ కప్పును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సాయి జ్యోతి, కిషోర్, సమీర్, శుభం, స్వామి నాయక్, అల్తాఫ్, ప్రశాంత్, అబేద్, అక్షిత్, ఆర్గనైజర్ వెంకట్, రాహుల్ పాల్గొన్నారు.





ప్రజాప్రశ్న



# కుదిరితే టికెట్.. కాదంటే ప్యాకేజ్

ఒకవేళ అప్పటికే వేరే వ్యక్తికి టికెట్ ఖరారైతే ప్యాకేజీ డీల్‌పై దృష్టి పెడుతున్నారు.

### కాంగ్రెస్ లో ఇదీ పరిస్థితి

కాంగ్రెస్‌లో టికెట్ విషయంలో తుది నిర్ణయం ఏఐసీసీదే. దీంతో రాష్ట్ర స్థాయిలోని నేతలు పార్టీలో చేరే నేతలకు నిర్దిష్టమైన హామీ ఇవ్వలేకపోతున్నారు. పీసీసీ చీఫ్, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జీలు చర్చించుకుని ఏఐసీసీకి ప్రతిపాదనలు పంపుతున్నా అంతిమ నిర్ణయంపై స్పష్టంగా భరోసా కల్పించలేక పోతున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత నామినేటెడ్ పోస్టుపై మాత్రం రాష్ట్ర నేతలు హామీ ఇస్తున్నారు. కానీ కాంగ్రెస్‌లో చేరాలనుకుంటున్నవారు మాత్రం వీలైతే టికెట్ లేదా ప్యాకేజీ అని పట్టుబడుతున్నారు.

### బీఆర్ఎస్ నేతలపై ఆశలు

పార్టీలో భారీగా చేరికలు ఉంటా యంటూ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మాణిక్‌రావ్ థాక్రే సహా చాలామంది నేతలు ప్రకటనలు చేశారు. ఈనెలాఖరుకు మరికొంతమంది చేరడం ఖాయమనే సంకేతాలను పార్టీ నేతలు ఇచ్చారు. ముఖ్యంగా బీఆర్ఎస్‌లో సిట్టింగులకే సీట్లు అని పార్టీ అధినేత పలు సందర్భాల్లో ప్రకటన చేయడంతో టికెట్‌పై ఆశలు పెట్టుకున్నవారు ఆలోచనలో పడ్డారు. ఇతర పార్టీల్లో గెలిచి బీఆర్ఎస్ గూటికి చేరిన ప్రాంతాల్లో పలువురు గులాబీ ఆశావహులు, గతంలో పోటీ చేసి ఓడిపోయిన వారు ఈసారి టికెట్ దక్కడంపై అనుమానంతో ఉన్నారు. ఇలాంటివారు కాంగ్రెస్‌లోకి వస్తారని ఆ పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. బీఆర్ఎస్ నుంచి తీగల కృష్ణారెడ్డి, ఆయన కోడలు అనిత, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్‌లో చేరబోతున్నట్టు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. త్వరలోనే చేరిక ఖాయమని కాంగ్రెస్ నేతలు ధీమాతో ఉన్నారు. షరా మామూలు తరహాలో తాము పార్టీని వీడడం లేదంటూ గులాబీ నేతలు స్టేట్‌మెంట్ ఇస్తున్నారు.

### బీజేపీ ఆపరేషన్ లోటస్

ఇక బీజేపీ కూడా వంద రోజుల యాక్షన్‌లో భాగంగా ఆపరేషన్ లోటస్‌కు శ్రీకారం చుట్టింది. బీఆర్ఎస్ అసంతృప్తులకే గాలం వేస్తోంది. కాంగ్రెస్‌లోని నేతలు కూడా బీజేపీతో సంప్రదింపులు జరుపుతున్నారు. అయితే అధిక శ్రావణం(శూన్యమాసం) కారణంగా చేరికలు ఆగాయని, శ్రావణంలో ఊపందుకుంటాయని కమలనాథులు చెబుతున్నారు.

### హామీ పై స్పష్టత కోసం

ఇక ఏ హామీ లేకపోతే ఎందుకు చేరుతారని కొందరు ఎదురవుతున్న ప్రశ్నలు. తరుణ్ చుగ్, సునీల్ బన్సల్ వీలైనంతగా హైదరాబాద్ లోనే మకాం వేస్తారని, కిషన్‌రెడ్డి, ఈటల రాజేందర్ తదితరులతో సంప్రదింపుల తర్వాత టికెట్ ఇవ్వడానికి అభ్యంతరం లేదనే హామీని ఇవ్వడానికి సిద్ధమైనట్టు తెలిసింది. పార్టీలు మారుతున్న నేతలంతా టికెట్, ప్యాకేజ్, పోస్టు కోసమే పట్టుబడుతున్నారు. స్థాయికి తగినంతగా ప్యాకేజీ రేట్ ఫిక్స్ అవుతుంది. ఒక్కో పార్టీలో ఒక్కో తీరులో ఇది గుట్టుచప్పుడు కాకుండా సెటిల్ అవుతోంది.

### వలసలపై బీఆర్ఎస్ స్పెషల్ ఫోకస్

ఇక అధికార బీఆర్ఎస్ సైతం వలసలపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. కాంగ్రెస్, బీజేపీలోని అసంతృప్త నేతలపై దృష్టి సారించింది. గ్రామ స్థాయిలో ఆ పార్టీల గ్రాఫ్ పెరుగుతుందనే ఉద్దేశంతో వీలైనంతగా డీమోరల్ చేయాలని చూస్తోంది. అయితే ఆకర్షించే ప్రయత్నాలు, ప్యాకేజీలతో కాంగ్రెస్‌ను వీక్ చేయడం కూడా బీఆర్ఎస్ టాస్కుగా మారింది. టికెట్‌పై కాకుండా కార్పొరేషన్ పోస్టు లేదా ఇతర నామినేటెడ్ అవకాశాలపై హామీ ఇస్తుంది.

# మణిపూర్ ఘటనలపై అట్టుడికిన పార్లమెంట్

ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రకటనపై ప్రతిపక్ష సభ్యులు వరుస నిరసనలను కొనసాగించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ అంశంపై చర్చిస్తామని సభకు హామీ ఇచ్చినప్పటికీ విపక్షాలు శాంతించలేదు. ఈ నిరసనల మధ్యే రాజ్యసభలో ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ సస్పెండ్ అయ్యారు. ఢిల్లీ ఆర్డినెన్స్ పై ఆయన కేంద్రమంత్రులతో వాగ్వాదానికి దిగారు. సభాపతి శాంతించాలని పదే పదే కోరినా నిరసన కొనసాగించారు. దీంతో సస్పెండ్ చేశారు.మరోవైపు లోక్‌సభ మధ్యాహ్నం 2:30 గంటలకు తిరిగి సమావేశమైంది. అయితే అంతకుముందు వాయిదా తర్వాత ప్రతిపక్ష బెంచ్‌ల నుండి నినాదాలు కొనసాగాయి. స్పీకర్ ఓం బిర్లా వారిని శాంతింపజేసేందుకు ప్రయత్నించారు. ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉన్నందున ప్రతిపక్షాలు ఎందుకు చర్చకు అనుమతించడం లేదో అర్థం కావడం లేదని అమిత్ షా ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అంతకుముందు ప్రభుత్వం మూడు బిల్లులను ప్రవేశపెట్టింది. మరో బిల్లును ఉపసంహరించుకుంది. కేంద్రం సోమవారం డీఎన్ఏ టెక్నాలజీ (యూజ్ అండ్ అప్లికేషన్) రెగ్యులేషన్ బిల్లు, 2019ని ఉపసంహరించుకోగా, నేషనల్ డెంటల్ కమిషన్ బిల్లు, 2023, నేషనల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ కమిషన్ బిల్లు, 2023 మరియు రాజ్యాంగ (షెడ్యూల్డ్ కులాల) ఆర్డర్ (సవరణ) బిల్లు, 2023ని ప్రవేశపెట్టింది.అయితే విపక్షాల నిరసనలతో వీటిపై చర్చ ముందుకు సాగలేదు. చివరికి ఉభయసభలు నేటికి వాయిదా పడ్డాయి.

# పవన్‌పై కోర్టుకెళ్లిన వాలంటీర్లు

పవన్ వ్యాఖ్యలు కుట్ర పూరితంగా ఉన్నాయి వాలంటీర్లలో అధికశాతం మహిళలు ఉన్నారు.. ఉమెన్ ట్రాఫికింగ్ కు సంబంధించి కేంద్ర నిఘా వర్గాలు పవన్ కు చెప్పి ఉంటే ఆ ఆధారాలను కోర్టుకు వెల్లడించాలని అంటున్నారు. ప్రభుత్వానికి సహాయకులుగా ఉన్న వాలంటీర్లపై పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు సరికాదు పవన్ వ్యాఖ్యల్లో ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్ర దాగి ఉందని పవన్ వెనుక ఎవరున్నారో స్పష్టం చేయాలన్నారు. వదంతులతో ప్రజలను రెచ్చగొట్టి వాలంటీర్లపై తిరగబడేలా వ్యాఖ్యలు చేసిన పవన్ కల్యాణ్‌పై చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తిని కోరినట్టు వెల్లడించారు బాధిత వాలంటీర్ తరపు న్యాయవాదులు.ఇప్పటికే ప్రభుత్వం కూడా పవన్ పై పరువు నష్టం కేసు వేయాలని నిర్ణయించింది. మహిళల అక్రమ రవాణా వెనుక వాలంటీర్ల హస్తం ఉందని అర్థం వచ్చేలా పవన్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో తీవ్ర దుమారాన్ని రేపాయి. పవన్ వెంటనే వాలంటీర్లకు క్షమాపణలు చెప్పాలని రాష్ట్ర మహిళా కమిషన్ సైతం నోటీసులు పంపింది. ఈ మేరకు వివిధ వార్తా పత్రికలు, న్యూస్ ఛానళ్లలో ప్రసారమైన వార్తల ఆధారంగా వాలంటీర్లపై పవన్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై కేసు నమోదుకు ఏపీ ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పవన్ కల్యాణ్ వాలంటీర్లపై చేసిన వ్యాఖ్యలపై సీసీపీ 199/4 ప్రకారం కేసు నమోదుకు ప్రభుత్వం అనుమతిచ్చింది. పవన్ కల్యాణ్ పై పరువునష్టం కేసులు పెట్టాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఆదేశిస్తూ గ్రామ, వార్డు వాలంటీర్లు, సచివాలయాల శాఖ ఆదేశాలిచ్చింది. ఈ మేరకు మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి నోటీసులు ప్రభుత్వం నోటీసులు పంపింది. 1973 క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ప్రకారం ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అనుకుంటోంది. అయితే ముందుగా వాలంటీర్ తో పిటిషన్ దాఖలు చేయించడం వ్యూహాత్మకమేనని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి.

# వీఆర్ఏలకు సీఎం గుడ్‌న్యూస్

(జూలై 24) వీఆర్ఏల క్రమబద్ధీకరణకు సంబంధించి ఉత్తర్వులను విడుదల చేశారు. ఈ ఉత్తర్వుల కాపీని వీఆర్ఏల జేఏసీ నేతలకు సీఎం కేసీఆర్ అందజేశారు. దాంతో రాష్ట్రంలోని వీఆర్ఏలు అంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో వీఆర్ఏల క్రమబద్ధీకరణ, సర్దుబాటు తదితర అంశాలపై ఆదివారం (జూలై 23) సచివాలయంలో సీఎం కేసీఆర్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. నీరటి, మసూరు, లషర్ వంటి కాలం చెల్లిన పేర్లతో పిలుచుకుంటున్న, భూస్వామ్య వ్యవస్థకు చిహ్నాలుగా ఉన్న వీఆర్ఏ వ్యవస్థను శాశ్వతంగా రద్దు చేస్తూ ఈ సమావేశంలో చారిత్రక నిర్ణయం తీసుకున్నారు. అందుకు సంబంధించిన ఉత్తర్వులను సోమవారం విడుదల చేశారు

# వరుణుడి కుమ్ముడు

బోరబండ ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన కుండపోత వర్షం కురిసింది. మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, కొండాపూర్ ఏరియాల్లోనూ ఉరుములు మెరుపులతో కూడిన వాన పడింది. రాజేంద్రనగర్, అత్తాపూర్, గండిపేట, నాంపల్లి, బషీర్ బాగ్, నారాయణగూడ, హిమాయత్ నగర్, లిబర్టీ, అంబర్‌పేట్, కాచిగూడ, నల్లకుంట, విద్యానగర్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, బేగంబజార్‌లో భారీ వర్షం కురిసింది. ఈ కుండపోత వర్షంతో రోడ్లన్ని ఒక్కసారిగా చెరువుల్లా మారిపోయాయి. దీంతో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. ఎక్కడికక్కడ వాహనాలు నిలిపోవటంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. ముందుకు వెళ్లలేక, వెనక్కి రాలేక జనాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరోవైపు హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై భారీ వర్షం వల్ల వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో కొన్ని ప్రాంతాల్లో రోడ్లపై చెట్లు నేలకూలాయి. దీంతో ఆ రూట్లలో రాకపోకలు నిలిచిపోయాయి. కొన్ని చోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఇదిలా ఉంటే నగరంలో భారీ వర్షం నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్పా ఇంటి నుంచి బయటకు రావొద్దని జీహెచ్‌ఎంసీ అధికారులు హెచ్చరించారు. అనవసర ప్రయాణాలు చేయవద్దని డీఆర్ఎఫ్ బృందాలు కూడా హెచ్చరికలు జారీ చేశాయి. అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యల కోసం 040-21111111, 9000113667 నెంబర్లకు ఫోన్ చేయాలని అధికారులు సూచించారు.

# పెత్తందారులపై పేదల విజయం

వెళ్లారని పేదలకు ఇళ్లు ఇస్తే ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. ఇళ్లు కట్టిస్తానంటూ గతంలో చంద్రబాబు మోసం చేశారని ఇప్పుడు పేదవాడికి ఇల్లు రాకూడదని అడ్డుకునేందుకు ప్రయత్నించారన్నారు.పేదలకు ఇల్లు రాకూడదనేదే వీరందరు కుట్ర చేశారని దీని కోసం సుప్రీంకోర్టుకు వెళ్లి అడ్డుకునేందుకు ప్రయత్నించారన్నారు. ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి ఈ రాష్ట్రంలోనే చూశామని కానీ చివరికి శత్రువులపై పేదలు సాధించిన విజయమన్నారు. ఇది పెత్తందారులపై పేదల విజయమని వ్యాఖ్యానించారు. చంద్రబాబు హయాంలో పేదలకు ఉపయోగపడే కార్యక్రమాలు ఎందుకు చేయలేదని ఈ సంక్షేమ పథకాలు గత ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేకపోయిందని ప్రశ్నించారు. మంచి చేసే కార్యక్రమాన్ని అడ్డుతగలడమే వీరి లక్ష్యమన్నారు. పేదవాడికి ఏ మంచి పని జరిగినా అడ్డుకోవడమే వీరి పని పేదల పిల్లలు ఇంగ్లీష్ మీడియంలో చదవకూడదా పెత్తందారుల పిల్లలే ఇంగ్లీష్ మీడియంలో చదవాలా అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, పేదలందరికీ ఈరోజు మరిచిపోలేని రోజని పేదలకు మంచి చేస్తుంటే రాష్ట్రం మరో శ్రీలంక అవుతుందని ప్రచారం చేశారని చంద్రబాబు హయాంలో కంటే ఇప్పుడే అప్పులు తక్కువ అన్నారు. అన్ని అవరోధాలను దాటుకుని అక్కచెల్లెమ్మల పేరిటే ఇళ్ల స్థలాలు ఇచ్చామన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.2.70 లక్షలు ఖర్చు చేస్తున్నామని అన్ని సౌకర్యాలతో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. నాలుగేళ్లుగా ఎంతో మంచి చేశాం గత ప్రభుత్వం చేయని మంచి చేశామన్నారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి అందరి ఆశీస్సులు ఉండాలని కోరారు.ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన తర్వాత సీఆర్డీఏలో పూర్తైన తొలి ఇల్లు కృష్ణాయపాలెంకు చెందిన ఈపూరి జీవరత్నంకు అందజేశారు. జీవరత్నం భర్త వ్యవసాయ కూలీ కాగా పేద కుటుంబానికి చెందిన ఆమె వాలంటీర్ కూడా. ఆమె పిల్లలకు అమ్మ ఒడి కింద సాయం పొదుపు సంఘంలో ఉన్న ఈమెకు నాలుగు విడతల్లో రూ. 10వేల చొప్పున రుణమాఫీ కూడా జరిగింది. తనకు లక్షల రూపాయల విలువ చేసే ఆస్తి అందించినందుకు సంతోషం వ్యక్తం చేశారు జీవరత్నం. ప్రభుత్వం సీఆర్డీఏ పరిధిలో 1,402.58 ఎకరాల్లో.. మొత్తం 25 లే అవుట్‌లలో 50,793 మంది పేదలకు ఈ ఏడాది మే 26న ఉచితంగా ఇళ్ల పట్టాలు అందించిన సంగతి తెలిసిందే. ఒక్కో ప్లాట్ రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల విలువ చేసే రూ.1,371.41 కోట్ల ఖరీదైన భూమిని పేదలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఆ లే అవుట్‌లలో రూ.384.42 కోట్లతో మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది ప్రభుత్వం. అంగన్‌వాడీ కేంద్రాలు, స్కూళ్లు, డిజిటల్ లైబ్రరీలు, ఆస్పత్రుల నిర్మాణం కూడా జరగనుంది. ఇలా ఇళ్ల నిర్మాణంతో పాటుగా అన్ని రకాల మౌలిక సదుపాయాల ఏర్పాటు చేస్తారు.

# తెలంగాణ బడి వేళల్లో మార్పులు

9.30 గంటల నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు అప్పర్ ప్రైమరీ స్కూళ్లు పనిచేయనున్నాయి. అయితే ఈ మార్పులు హైదరాబాద్ జంటనగరాల పరిధిలో ఉన్న పాఠశాలలు కాకుండా రాష్ట్రంలో ఉన్న అన్ని స్కూళ్లకు వర్తించనున్నట్టు ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. కాగా ఈ మార్పులు వెంటనే అమల్లోకి వస్తాయని వెల్లడించింది. స్కూళ్ల పనివేళల్లో మార్పులకు సంబంధించిన ఉత్తర్వులను రాష్ట్రంలోని అన్ని జిల్లాల డీఈవోలు, ఆర్‌జేడీఎస్ఈలకు విద్యాశాఖ పంపించింది. వారి పరిధిలోని ఎంఈవోలు, హెడ్‌మాస్టర్లు, పాఠశాలల యాజమాన్యాలకు సమయాల్లో మార్పులకు సంబంధించిన సూచనలు చేయాలని విద్యాశాఖ ఆదేశించింది. అయితే హైదరాబాద్ జంటనగరాల పరిధిలోని స్కూళ్లకు మాత్రం టైమింగ్స్‌లో ఎలాంటి మార్పులు చేయకపోవటం గమనార్హం. వాళ్లకు కూడా త్వరలోనే టైమింగ్స్ మార్చే అవకాశం ఉందని సమాచారం. అయితే స్కూళ్ల టైమింగ్స్‌లో మార్పులు చేయాలని గత కొంతకాలంగా పాఠశాల విద్యాశాఖ ఆలోచనలు చేస్తోంది. ప్రస్తుతం ప్రైమరీ స్కూళ్లు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు, అప్పర్ ప్రైమరీ స్కూళ్లు 9.30 గంటల నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు పనిచేస్తున్నాయి. హైదరాబాద్ పరిధిలోని పాఠశాలలు మాత్రం కొంత ముందుగానే మొదలవుతాయి.

# బీజేపీ ధర్నాకు హైకోర్టు అనుమతి

అధికార పార్టీ కూడా ధర్నాలు చేసిన సందర్భాలున్నాయని అలాంటప్పుడు మాత్రం అభ్యంతరాలు ఎందుకు రావని హైకోర్టు నిలదీసింది.ఇక ధర్నాలో 500 మందికి మించి పాల్గొనరాదని ఈ మేరకు పోలీసులకు లిఖితపూర్వక హామి ఇవ్వాలని బీజేపీకి హైకోర్టు సూచించింది. ఎలాంటి ర్యాలీలు నిర్వహించవద్దని, ధర్నాకు హాజరయ్యే ముఖ్య నేతల వివరాలు పోలీసులకు ముందుగానే సమర్పించాలని ఆదేశించింది. బీజేపీ ర్యాలీకి అనుమతివ్వాలంటూ హైదరాబాద్ సీపీని ఆదేశించింది. మరోవైపు, నిజామాబాద్ ధర్నాచౌక్‌లో బీజేపీ నేతలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎంపీ ధర్మపురి అర్వింద్ పాల్గొన్నారు. రాష్ట్రంలో నిర్మించిన డబుల బెడ్రూం ఇళ్లు పేదలకు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ సీఎంగా ఉంటే డబుల్ బెడ్రూం ఇళ్లు రావని విమర్శించారు. పేదల కోసం కట్టిన ఇండ్లు పంపిణీ చేయకుండానే కూలిపోతున్నాయని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి 3,000 ఇళ్లకు ఆర్థిక సాయం చేస్తానని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ప్రభుత్వం బడ్జెట్‌లోని నిధుల్లో రూ.10,000 కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఎంపీ అరవింద్ ఆరోపించారు.

# కారులోకి కాంగ్రెస్ నేత

వెంకట్ రెడ్డి చేస్తున్నది తప్పని అనిల్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో సోమవారం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం ఏర్పాటు చేసి బహిరంగ విమర్శలు గుప్పించారు. ఆ తర్వాత కొద్ది గంటల్లోనే ఆయన బీఆర్ఎస్ పార్టీలో చేరడం గమనార్హం. కర్ణాటక రాష్ట్రంలో అధికారం చేపట్టిన తర్వాత తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో చేరికల జోష్ పెరిగిన విషయం తెలిసిందే.

మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత చిన్న, పెద్ద నేతలు అదే బాటలో నడుస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాకిస్తూ భువనగిరి డీసీసీ అధ్యక్షుడు అనిల్ కుమార్ బీఆర్ఎస్ పార్టీలో చేరడం ప్రాధాన్యత సంతరించుకుంది. చేరికల సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. ధరణి ద్వారా రైతులకు, ప్రజలకు ఎంతో ప్రయోజనం కలిగిందన్నారు. యజమానులు మాత్రమే తమ భూములను బదలాయించే అవకాశం ధరణితో ఏర్పడిందన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన అనిల్ కుమార్ రెడ్డిని కేసీఆర్ అభినందించారు.

# అమిత్ షాతో బండి సంజయ్ భేటీ

సమాయాత్తం కావాల్సిన పరిస్థితుల్లో మొన్నటివరకు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రశాఖ అంతర్గత కుమ్ములాటలను ఎదుర్కొంది. పార్టీ నాయకత్వంపై చెలరేగిన అసంతృప్తితో సతమతమైంది. ఇప్పుడా పరిస్థితి లేదు. బీజేపీ రాష్ట్రశాఖ అధ్యక్ష బాధ్యతల నుంచి బండి సంజయ్‌ను తప్పించింది పార్టీ అధిష్ఠానం. ఆయన స్థానంలో కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డికి పగ్గాలను అప్పగించింది. ఈ పరిస్థితుల్లో బండి సంజయ్‌కు కేంద్ర మంత్రివర్గంలో స్థానం కల్పించాలని పార్టీ హైకమాండ్ యోచిస్తున్నట్లు గతంలో వార్తలొచ్చిన విషయం తెలిసిందే. కిషన్ రెడ్డి స్థానంలో తెలంగాణ కోటా కింద బండి సంజయ్‌ను తీసుకోవచ్చంటూ జోరుగా ప్రచారం సాగింది. తదుపరి కేంద్ర మంత్రివర్గ విస్తరణలో ఆయనకు బెర్త్ లభిస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమౌతోన్నాయి.

ఈ పరిణామాల మధ్య- బండి సంజయ్ సోమవారం దేశ రాజధానిలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను కలుసుకున్నారు. సుమారు 40 నిమిషాల పాటు ఆయనతో పలు అంశాలపై చర్చించారు. కరీంనగర్ లోక్‌సభ స్థానానికి ప్రాతినిథ్యాన్ని వహిస్తోన్న ఆయన పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో పాల్గొనడానికి ఢిల్లీ వచ్చారు. మధ్యాహ్నం అమిత్ షాతో భేటీ అయ్యారు. తెలంగాణలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామలను అమిత్ షా దృష్టికి తీసుకెళ్లారు బండి సంజయ్. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ స్థానాలను గెలుచుకోవడానికి అనుకూల వాతావరణం ఉందని చెప్పారు. పార్టీ క్యాడర్ మొత్తం ఎన్నికలను ఎదుర్కొనడానికి సంసిద్ధంగా ఉందని చెప్పారు.

దీనికి అమిత్ షా స్పందించారు. త్వరలో తాను తెలంగాణలో పర్యటిస్తానని చెప్పారు. రాష్ట్రస్థాయిలో అసెంబ్లీ ఎన్నికల ప్రచార కార్యక్రమాలపై దృష్టి సారించాలని ఆయన బండి సంజయ్‌కు సూచించారు. పార్టీ రాష్ట్రశాఖ కొత్త అధ్యక్షుడు, నూతన కార్యవర్గంతో సమన్వయం చేసుకోవాలని, పార్టీ అధ్యక్షుడిగా పని చేసిన అనుభవాన్ని వినియోగించుకోవాలని అన్నారు.

# ఏరు దాటాక తెప్ప తగలేయడం మామా, అల్లుళ్లకు అలవాటే

కమ్యూనిస్టులకు కార్యకర్తలు కూడా లేరని సీపీఐ, సీపీఎం ఉచ్చులో పడొద్దని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ హరీశ్ అన్నారు. ఈ వ్యాఖ్యలపై రేవంత్ విమర్శలు గుప్పించారు.

## థ్రిల్ సిటీలో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

**హైదరాబాద్** థ్రిల్ సిటీలోయువనేత తలసాని సాయి కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీ లు ప్రభాకర్ రావు,, ఎగ్గే మల్లేశం, కార్పొరేషన్ చైర్మన్ లు గజ్జెల నగేష్, కోలేటి దామోదర్ గుప్తా, అనిల్ కుమార్ కూర్మాచలం, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత రెడ్డి, పలువురు నాయకులు పాల్గోన్నారు.

## సెల్ఫీ తీసుకుంటూ జలపాతంలోకి జారిపడ్డ యువకుడు

**ఔరంగాబాద్** మహారాష్ట్రలోని అజంతా గుహల వద్ద సెల్ఫీ కోసం పోజులిస్తూ ఓ యువకుడు జలపాతంలో జారిపడ్డాడు. సోయగావ్కు చెందిన గోపాల్ తన స్నేహితులతో కలిసి అజంతా గుహలకు వెళ్లాడు. జలపాతం వద్ద సెల్ఫీ తీసుకుంటుండగా బ్యాలెన్స్ తప్పి 2,000 అడుగుల లోతైన గొయ్యిలో పడిపోయాడు. వెంటనే అతని స్నేహితులు పోలీసులకు సమాచారమిచ్చారు. ఈత రావడంతో అతడు ఓ రాయిని పట్టుకుని ఉండగా.. పోలీసులు, అధికారులు కలిసి అతడిని కాపాడారు.

# సర్పంచుల కలక్టరేట్ ముట్టడి

**అనకాపల్లి** గత రెండున్నర సంవత్సరాలుగా గ్రామలు అభివృద్ధికి నోచుకోలేదని తక్షణం తమ 15 డిమాండ్లు పరిష్కరించాలంటూ అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ఉమ్మడి జిల్లాల సర్పంచులు ముట్టడించారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ కలెక్టర్ కార్యాలయానికి స్వీయనిర్బంధన తో ఖైదీ చేయబడ్డ వాహనంలో వినూత్నంగా సర్పంచులు త్వరలో వచ్చి నిరసన తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం గ్రామాలకు కేటాయిస్తున్న నిధులను ప్రభుత్వం దొంగలిస్తుందని సర్పంచులు ఆరోపించారు రాజ్యాంగబద్ధంగా తమ హక్కులను రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ కార్యాలయంలోకి సర్పంచ్లు దూసుకెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకోవడంతో కలెక్టర్ కార్యాలయం ముందు సర్పంచులు బైఠాయించారు.

## ఎంపి కోమటిరెడ్డిపై మండిపడ్డ డీసీసీ ఛీఫ్

**యాదాద్రి** భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై.. జిల్లా డిసిసి అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ ఫైర్ అయ్యారు. అసెంబ్లీ సెగ్మెంట్లలో గ్రూపులు ప్రోత్సహిస్తూ పార్టీని బలహీనపర్చుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు.ఆదివారం నాడు బీబీనగర్ లో కొంతమంది కోమటిరెడ్డి వర్గం నేతలు రహస్య సమావేశం నిర్వహించడాన్ని అయన తప్పు పట్టారు. ఎంపి కోమటిరెడ్డి వైఖరిని నిరశిస్తూ సోమవారం నాడు భువనగిరి లో కుంభం రవికుమార్ ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.

## మడ్డువలస లో ఏనుగుల హల్ చల్



**శ్రీకాకుళం** శ్రీకాకుళం నుండి 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న మడ్డువలస రిజర్వాయర్ లు పరిసర ప్రాంతాల్లో ఏనుగులు సంచరిస్తున్నాయి. దాంతోచుట్టుపక్కల ప్రాంతాల్లో నివసించే ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అధికారులకు సమాచారం ఇచ్చినా స్పందించకపోవడంతో స్థానిక ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తునారు. గతంలో ఇల్లు, పొలాలు, ఏనుగులు ధ్వంసం చేశాయి. ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న స్పందించడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..

## భార్య లేదని భర్త ఆత్మహత్యాయత్నం

**మైలవరం** భార్య గొడవపడి పుట్టింటికి వెళ్ళిందనే మన:స్థాపంతో భర్త మంచినీటి బావిలో దూకాడు. విజయవాడ రోడ్లోని చలం బావిలో దూకి అంకరాజు (24) ఆత్మహత్యా యత్నం చేసాడు. అంకరాజుకి ఈత రావడంతో ప్రాణం దక్కాయి. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని తాడు వేసి అంకరాజు ని బయటకు లాగారు. తరువాత అంకరాజుపై గరం గరం చివాట్లు పెట్టారు.

# సర్పంచుల నిరసన

**ఏలూరు** ఏలూరు జిల్లా ఏలూరు కలెక్టరేట్ వద్ద జిల్లా సర్పంచ్ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సర్పంచ్ ల సంఘ అధ్యక్షుడు కడలి గోపాలరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దొంగలించిన నిధులు విధులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏలూరులో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఏలూరు కలెక్టరేట్ వద్ద ధర్నా చేసి ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పంచాయతీ చాంబర్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కడలి గోపాలరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో జగన్మోహన్ రెడ్డి సర్పంచులకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు జగన్మోహన్ రెడ్డి కొత్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. వాలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చి పంచాయతీలను అధ్వానంగా తయారు చేశారని, పారిశుధ్యం పడక వేసిందనన్నారు. పంచాయతీ సర్పంచ్లను ఉత్సవ విగ్రహాల తయారు చేయడమే కాకుండా 14, 15 ఆర్థిక సంఘం నిధులు 8660 కోట్లు రూపాయలు కోట్ల రూపాయలు జగన్మోహన్ రెడ్డి స్వాహా చేశారని ఆరోపించారు.

# నిస్వార్థ నాయకుడు పనకంటి కిషన్ రావు

ముఖ్యమంత్రి,ప్రధానమంత్రి స్థాయిలలో కూడ తన మాట చెల్లుబాటు అయినప్పటికీ,డబ్బు మూటలకు, స్వార్థపు పబ్బాలకు తావీయని త్యాగ మూర్తి, నిస్వార్థ నాయకుడు పనకంటి కిషన్ రావు అని మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి పేర్కొన్నారు.మంథని క్రియాశీలక రాజకీయాల లో భీష్మాచార్యులుగా ప్రసిద్ధి చెందిన పనకంటి కిషన్ రావు 96 వ జయంతిని సోమవారం మంథని విద్యార్థి యువత కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.

ఆయన రాజకీయ ప్రస్థానం గురించి, స్వాతంత్ర్య సమర యోధుడి గా, సోషలిస్టు నేత గా వారీ జీవనశైలి గురించి పలువురు వక్తలు ప్రశంసిస్తూ ప్రసంగించారు. మంథని పంచాయతీ సమితి అధ్యక్షులుగా నాలుగు పర్యాయాలు,అవిభక్త కరీంనగర్ జిల్లా పరిషత్ అధ్యక్షులుగా ఆయన చేసిన సేవలుబహూళ ప్రశంసనీయమని పలువురు విభిన్న అంశాలను ప్రస్తావించారు.మాజీ ప్రధాని పివి సహాచర మిత్రుడు గా అత్యంత ఆప్తుడిగా జగమెరిగిన కిషన్ రావు స్మృత్యర్థం గా తగు రీతిలో నామకరణం అలాగే నిర్మాణాల ను చేపట్టే క్రియశీలక అంశాలలో తగు భాద్యతలు మోస్తామని కొండెల మారుతి ప్రకటించారు.

స్వర్గీయ పనకంటి కిషన్ రావు తనయుడు పనకంటి చంద్రశేఖర్ విశిష్ట అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొండపాక సత్యప్రకాశ్, బిఆర్ఎస్ నాయకులు రామడుగు మారుతి రావు, తాటి బుచ్చన్న గౌడ్, ఆర్ఆర్ మీడియా యండి మేడగోనీ రాజమౌళి గౌడ్, మైనారిటీ నాయకులు షరీఫోద్దీన్, విశ్రాంత గెజిటెడ్ హెచ్ యం మాడీశెట్టి శ్యాంసుందర్, గాయకుడు చిన్నబాపు ,కాంగ్రెసు నాయకులు టక్కెగారి కిట్టన్న లు పాల్గొన్నారు.

# స్టైలిష్ యాక్షన్ పార్టుతో వరుణ్‌తేజ్
## గాండీవధారి అర్జున టీజర్



మెగా హీరో వరుణ్‌తేజ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఈ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి గాండీవధారి అర్జున. ఈ చిత్రంలో ఏజెంట్ ఫేం సాక్షి వైద్య ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. 12 ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీకి సంబంధించి ఇప్పటికే మోషన్ పోస్టర్ విడుదల చేయగా.. నెట్టింట్లో వైరల్ అవుతోంది. మరోవైపు ఫస్ట్ లుక్ కూడా అందరినీ ఇంప్రెస్ చేస్తోంది. చాలా రోజుల తర్వాత ఈ మూవీకి సంబంధించిన ఇంట్రెస్టింగ్ అప్‌డేట్‌ను టీజర్ రూపంలో అందించారు మేకర్స్. టీజర్‌లో వచ్చే స్టైలిష్ హై ఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్ విజువల్స్ సినిమాకు హైలెట్‌గా నిలువబోతున్నాయని తెలుస్తోంది. ఈ చిత్రానికి ది ఘోస్ట్ ఫేం ప్రవీణ్ సత్తారు దర్శకత్వం వహిస్తున్నాడు. గాండీవధారి అర్జున మూవీని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నారు. యాక్షన్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. విమలారామన్, నాజర్, వినయ్ రాయ్ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. గాండీవధారి అర్జున ఆగస్టు 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. వరుణ్ తేజ్ మరోవైపు 13లో కూడా నటిస్తున్నాడు. వార్ డ్రామా నేపథ్యంలో పాన్ ఇండియా కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి శక్తి ప్రతాప్ సింగ్ హడ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ ఫైటర్ పైలట్‌గా నటిస్తుండగా.. మాజీ మిస్ యూనివర్స్ మానుషి ఛిల్లార్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది.

# విజయ్ సేతుపతి స్టైలిష్ ఎంట్రీ..
## జవాన్ తాజా లుక్ వైరల్




బాలీవుడ్ యాక్టర్ షారుఖ్ ఖాన్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం 'జవాన్' కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ (%ూశ్రీవవ%) దర్శకత్వం వహిస్తున్నాడు. లేడీ సూపర్ స్టార్ నయనతార ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సేతుపతి కీలక పాత్ర పోషిస్తున్నాడు. జవాన్ నుంచి విజయ్ సేతుపతి క్యారెక్టర్‌ను పరిచయం చేస్తూ.. క్యాప్షన్‌తో తాజా లుక్ షేర్ చేశారు. బ్లాక్ స్టైలిష్ గాగుల్స్‌తో స్టైలిష్‌గా కనిపిస్తున్నాడు. ఇప్పుడీ లుక్ నెట్టింటిని షేక్ చేస్తోంది. మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన టైటిల్ అనౌన్స్‌మెంట టీజర్‌తోపాటు సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. జవాన్ ట్రైలర్‌లో షారుక్ ఖాన్ జవాన్‌లో కిల్లింగ్ యాక్టింగ్‌తో ఇరగదీయబోతున్నాడని, ఇంటెన్స్ యాక్షన్ పార్టు, స్టన్నింగ్ విజువల్స్‌తో సాగే చెబుతోంది. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో షారుఖ్ ఖాన్ ఈ చిత్రంలో తండ్రి, కొడుకుగా డ్యుయల్ రోల్‌లో కనిపించబోతున్నట్టు సమాచారం. జవాన్‌లో నయనతార ఇన్వెస్టిగేటివ్ ఆఫీసర్‌గా నటించనున్నట్టు సమాచారం. ఈ చిత్రంలో, ప్రియమణి, సన్యా మల్హోత్రా, సునీల్ గ్రోవర్ కీలక పాత్రలలో నటిస్తుండగా.. బాలీవుడ్ భామ దీపికా పదుకొనే అతిథి పాత్రలో కనిపించనుంది. జవాన్ సెప్టెంబర్ 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. హై ఆక్టేన్ యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీని షారుఖ్ ఖాన్ హోంబ్యానర్ రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై గౌరీఖాన్ తెరకెక్కిస్తోంది.



# వరుణ్‌తేజ్ జోడీగా..

తెలుగు తారాపథంలో దూసుకుపోతున్నది హర్యానా సుందరి మీనాక్షి చౌదరి. 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' చిత్రంతో తెలుగులో ఎంట్రీ ఇచ్చిన ఈ భామ 'ఖిలాడీ' 'హిట్-2' సినిమాలతో యువతరానికి చేరువైంది. చక్కటి అందం, అభినయం కలబోతగా ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. మహేష్‌బాబు తాజా చిత్రం 'గుంటూరు కారం' నుంచి పూజాహెగ్డే తప్పుకోవడంతో ఆ స్థానంలో నాయికగా అవకాశాన్ని సంపాదించుకొని ఒక్కసారిగా పరిశ్రమ దృష్టిని ఆకర్షించింది. తాజాగా ఈ భామ మరో భారీ చిత్రంలో అవకాశాన్ని చేజిక్కించుకుంది. వరుణ్‌తేజ్ కథానాయకుడిగా 'పలాస' ఫేమ్ కరుణకుమార్ దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించనుంది. ఈ నెల 27న ఈ చిత్రం లాంఛనంగా ప్రారంభం కానుంది. ఇందులో వరుణ్‌తేజ్ సరసన కథానాయికగా మీనాక్షి చౌదరిని ఎంపిక చేశారు. 1960 నేపథ్యంలో సాగే ఈ కథలో ఆమె పాత్ర అభినయ ప్రధానంగా సాగుతుందని చిత్రబృందం పేర్కొంది.

## స్టార్ నటి కారణంగా
# ఏడ్చేసిన సుధామూర్తి..!



ఇన్ఫోసిస్ కో-ఫౌండర్ నారాయణ మూర్తి భార్య సుధామూర్తి అందరికీ సుపరిచితులే. విద్యావేత్త, రచయిత, అంతకుమించి గొప్ప మానవతామూర్తిగా పేరు పొందారు. ప్రస్తుతం ఇన్ఫోసిస్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ గా కొనసాగుతున్నారు. కాగా, తాజాగా సుధామూర్తి.. ఓ నటి కారణంగా కన్నీరు పెట్టుకున్నారట. ఈ విషయాన్ని సుధామూర్తి ఇటీవలే ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఇంతకీ ఆ నటి ఎవరనుకుంటున్నారు..? బాలీవుడ్ స్టార్ అలియా భట్ అలియా కారణంగా సుధామూర్తి ఎందుకు కన్నీరు పెట్టుకున్నారంటే..? స్పై థ్రిల్లర్ నేపథ్యం లో 'రాజీ' చిత్రం తెరకెక్కిన విషయం తెలిసిందే. 2018లో విడుదలైన ఈ చిత్రంలో అలియా మనదేశం కోసం పనిచేసే గూఢచారి పాత్రలో ఒదిగిపోయింది. కాగా, ఈ చిత్రాన్ని చూసిన సుధామూర్తి.. అలియా నటనకు ఏడ్చేసినట్లు చెప్పారు. 'భావోద్వేగభరిత సన్నివేశాలు చూసి నేనెప్పుడూ కంటతడి పెట్టుకోలేదు. కానీ, 'రాజీ' చిత్రంలో అలియా నటనకు మాత్రం ఏడ్చేశాను' అంటూ చెప్పుకొచ్చారు. 'నేను థియేటర్ లో 1958లో తొలిసారి సినిమా చూశాను. అప్పటి నుంచి వైజయంతీమాలను అభిమానించడం ప్రారంభించా. దిలీప్ కుమార్, రాజేష్ ఖన్నా, హృతిక్ రోషన్ నుంచి షారుఖ్ ఖాన్, అమీర్ ఖాన్ వరకూ వివిధ దశల్లో వారి చిత్రాలను ఆస్వాదించాను. ఆయుష్మాన్ ఖురానా కూడా ఇష్టమే. నర్గిస్ నటననూ ఇష్టపడతా. ఈ తరంలో మాత్రం అలియా నటనను అభిమానిస్తా. నిజంగా తాను ఓ గొప్ప యాక్టర్' అంటూ సుధామూర్తి పేర్కొన్నారు. ఇక సినిమాలకు సంబంధించిన ఎడిటింగ్, సంగీతం గురించి తమ ఇంట్లో చర్చించుకుంటుంటామని సుధా మూర్తి ఈ సందర్భంగా తెలిపారు. ఇక 2018 లో విడుదలైన 'రాజీ' సినిమా.. ఏకంగా రూ.190 కోట్లు వసూలు చేసింది. అంతేకాకుండా 64వ ఫిల్మ్ ఫేర్ అవార్డుల్లో ఏకంగా 5 అవార్డులను సొంతం చేసుకుంది. అందులో ఉత్తమ నటి పురస్కారం ఒకటి. ఇక అలియా నటించిన తాజా చిత్రం 'రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ' ఈ సినిమా ఈనెల 28న విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ చిత్రంలో రణ్ వీర్ సింగ్ హీరోగా నటించారు. కరణ్ జోహార్ దర్శకత్వం వహించారు.

## నితిన్ మాస్
# హంగామా



నితిన్ తాజా చిత్రానికి 'ఎక్స్‌ట్రా' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. 'ఆర్డినరీ మేన్' ఉపశీర్షిక. వక్కంతం వంశీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సుధాకర్ రెడ్డి, నిఖితా రెడ్డి నిర్మిస్తున్నారు. శ్రీలీల కథానాయిక. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. ఆదివారం ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఇందులో బాగా పెరిగిన జుట్టు, గుబురు గడ్డంతో నితిన్ సరికొత్త లుక్‌లో కనిపిస్తున్నారు. దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'క్యారెక్టర్ బేస్డ్ స్క్రిప్ట్ ఇది.

యాక్షన్, కామెడీ అంశాలతో ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతుంది. నితిన్ పాత్ర రెండు భిన్న కోణాల్లో మెప్పిస్తుంది. కథలోని మలుపులు ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేస్తాయి' అని చెప్పారు. అరవైశాతం చిత్రీకరణ పూర్తయిందని నిర్మాతలు పేర్కొన్నారు. ఈ చిత్రానికి హారీష్‌జైరాజ్ సంగీతాన్నందిస్తున్నారు.

శ్రేష్ఠ్ మూవీస్, ఆదిత్యమూవీస్, రుచిర ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.

# అరణ్య వీరుడి పరాక్రమం



సూర్య కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ ఫాంటసీ చిత్రం 'కంగువ'. శివ దర్శకుడు. స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. దిశా పటానీ కథానాయిక. పాన్ ఇండియా మూవీగా పది భాషల్లో విడుదలకానుంది. ఆదివారం సూర్య పుట్టిన రోజును పురస్కరించుకొని టీజర్‌ను విడుదల చేశారు. అడవి నేపథ్యంలో చారిత్రక, ఫాంటసీ అంశాలతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో హీరో సూర్య అరణ్య వీరుడి పాత్రలో కనిపించనున్నారు. టీజర్ ఆసాంతం సూర్య పరాక్రమాలను ఆవిష్కరిస్తూ మాస్ అంశాలతో సాగింది. దేవిశ్రీప్రసాద్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ హైలైట్‌గా నిలిచింది. దాదాపు 300కోట్ల బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. సూర్య కెరీర్‌లోనే అత్యధిక వ్యయంతో నిర్మాణం జరుపుకుంటున్న చిత్రమిది కావడం విశేషం. అడవి నేపథ్యంలో అబ్బురపరిచే విజువల్స్‌తో సినిమా సరికొత్త అనుభూతిని పంచుతుందని చిత్ర బృందం పేర్కొంది. వచ్చే ఏడాది వేసవిలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: వెట్రి పళనిస్వామి, సంగీతం: దేవిశ్రీప్రసాద్.

## తెలుగు వారు
# చాలా స్పెషల్



'సామజవరగమన' చిత్రం ద్వారా తెలుగులో అరంగేట్రం చేసింది మలయాళీ సుందరి రెబ్బా మోనికా జాన్. శ్రీవిష్ణు కథానాయకుడిగా రామ్ అబ్బరాజు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సందర్భంగా రెబ్బా మోనికా జాన్ మాట్లాడుతూ 'నేను మలయాళీ అయినా బెంగళూరులో పుట్టి పెరిగాను. మలయాళంలో నటించిన 'ఫొరెన్సిక్' చిత్రానికి మంచి పేరొచ్చింది. 'సామజవరగమన' వంటి కుటుంబ కథా చిత్రం ద్వారా తెలుగు తెరకు పరిచయం కావడం ఆనందంగా ఉంది. ఈ సినిమాలో సరయు అనే మధ్యతరగతి అమ్మాయిగా నా పాత్రకు మంచి గుర్తింపు లభించింది. దక్షిణాది భాషల్లో కొన్ని సినిమాల్లో నటించాను. తెలుగు ఇండస్ట్రీ మాత్రం నా హృదయానికి దగ్గరగా అనిపించింది. ఈ సినిమా సక్సెస్ టూర్ కోసం తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాలకు వెళ్లినప్పుడు అక్కడి ప్రజలు నాపట్ల ఎంతో ఆప్యాయత కనబరిచారు. తెలుగువారు చాలా ప్రత్యేకం అనే భావన కలిగింది. ప్రస్తుతం తెలుగులో కొన్ని స్క్రిప్ట్స్ వింటున్నా' అని చెప్పింది.

# రణ్‌వీర్ సినిమాపై
# సెన్సార్ ఆగ్రహం



దాదాపు ఏడేళ్ల విరామం తర్వాత కరణ్‌జోహార్ దర్శకత్వం వహించిన చిత్రం 'రాఖీ ఔర్ రాణి కీ ప్రేమ్ కహానీ'. రణ్‌వీర్‌సింగ్, అలియాభట్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. అయితే ఈ సినిమాలో కొన్ని సంభాషణలు, సన్నివేశాలపై సెన్సార్ బోర్డ్ తీవ్ర అభ్యంతరం తెలిపింది. అశ్లీల పదాలతో పాటు రాజకీయ సంబంధమైన సంభాషణలను తొలగించాలని ఆదేశించింది. రవీంద్రనాథ్ టాగూర్‌కు సంబంధించిన ఓ సన్నివేశాన్ని పూర్తిగా తొలగించారని తెలిసింది. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేపథ్యంలో వచ్చే ఓ సుదీర్ఘమైన డైలాగ్‌ను కూడా మార్చాలని నిర్మాతలకు సూచించింది. ఓ మద్యపాన బ్రాండ్ పేరును ఉపయోగించడంతో పాటు మహిళల లోదుస్తుల గురించిన పదాల పట్ల సెన్సార్ బోర్డ్ ఆగ్రహం వ్యక్తం చేసింది. మహిళలను కించపరిచేలా ఆ పదాలు ఉన్నాయని వ్యాఖ్యానించింది. ఈ చిత్రంలో జయాబచ్చన్, షబానా ఆజ్మీ తదితరులు కీలక పాత్రలను పోషించారు.

# గులాభి పార్టీలో సీట్ల పంచాయితి

- ఎన్నికలు సమీపిస్తుండగా ముదురుతున్న టికెట్ల పంచాయతి
- మొదటి విడత టికెట్ల లిస్ట్ సిద్ధంచేసుకున్న కేసీఆర్
- మొదటి లిస్ట్ లో తమ పేరుందో, లేదో అనే అదుర్దలో సిట్టింగులు
- టికెట్ ఇస్తమంటే సరే లేకపోతే తమ దారి తాము చూసుకుంటామని సంకేతాలు
- గతంలో గులాభి పార్టీ టికెట్ కోసం పోటీ పడి నిరాశ చెందిన వారు ఏదో రకంగా పోటీ చేయలనే తాపత్రయంలో సీనియర్ నేతలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో అధికార బీఆర్ఎస్ లో పరిస్థితి అదుపుతప్పి ముందుగోయ్యి వెనక నుయ్యిగా మారినట్లు కనిపిస్తోంది. ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో టికెట్ల అంశంపై ప్రధానంగా పార్టీ నాయకుల్లో అసంతృప్తి చెలరేగుతుంది. టికెట్ల కేటాయింపు విషయంలో సర్వే నివేదికల పైనే కేటాయింపులు చేసే అవకాశాలు ఉన్నట్లు గత కొంత కాలంగా ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే మొదటి విడత లిస్టును కేసీఆర్ సిద్ధం చేసుకున్నారని, త్వరలోనే దానిని ప్రకటించేందుకు సిద్ధమవుతున్నారనే హడావుడి జరుగుతుంది. కొంతమంది పార్టీ కీలక నేతలు, ఇతర పార్టీలో నుంచి టిక్కెట్ హామీపై చేరిన వారిలో కొంతమందికి టికెట్ దక్కే అవకాశం లేదనే ప్రచారం జరుగుతుండడంతో వారంతా ఇప్పుడు కేసిఆర్ వద్దే తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నారు. తమ నియోజకవర్గాల్లో తమకు టిక్కెట్ ఇస్తామంటే సరే , లేకపోతే తమ దారి తాము చూసుకునేందుకు సిద్ధమనే సంకేతాలను పంపిస్తున్నారు.ఇప్పటికే కొంత మంది విపక్ష పార్టీలతో చర్చలు జరుపుతు, టిక్కెట్ హామీ పొందే ప్రయత్నం చేస్తున్నారు. అక్కడి నుంచి స్పష్టమైన హామీ వస్తే పార్టీని వీడేందుకు కూడా సిద్ధం అవుతున్నారు. ఇప్పటికే టికెట్ ఆశిస్తున్న ఎమ్మెల్సీలు , మాజీ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లో చేరిన 12 మంది ఎమ్మెల్యేలు, నియోజకవర్గ స్థాయి నేతలు తమ అనుచరులతో కీలకంగా సమావేశాలు నిర్వహిస్తు, బీఆర్ఎస్ టికెట్ దక్కకపోతే ఏం చేయాలనే విషయంపై అంతర్గతంగా చర్చిస్తున్నారు. రెండు రోజుల క్రితం రంగారెడ్డి జిల్లాలోని బీఆర్ఎస్ అసంతృప్తులు రహస్య సమావేశం నిర్వహించుకుని వారంతా కలిసికట్టుగా పార్టీ మారాలని నిర్ణయం తీసుకున్నారని సమాచారం. దీనిలో భాగంగానే జులై 30వ తేదీన బీఆర్ఎస్ అధిష్టానానికి డెడ్ లైన్ విధించారు. మొదటి విడత లిస్ట్ ప్రకటించే అవకాశం ఉండడంతో అసంతృప్తులు ఏదో ఒకటి తేల్చుకోవాలని భావిస్తున్నారట. ఆషాడం ముగియడంతో బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితా సిద్ధమైందంటు ప్రచారం జరుగుతుంది.

ఎవరికి టిక్కెట్ వస్తుందనేది ఇంకా క్లారిటీ లేకపోవడంతో ఆ లిస్టులో తమ పేరు ఉందో లేదో తెలుసుకోవాలని అసంతృప్తులు భావిస్తున్నారట. ఇప్పటికే అనేకసార్లు టికెట్ హామీ పొంది నిరాశకు గురైన వారు ఇతర పార్టీల నుంచి వచ్చి చేరిన వారు ఈ విషయంలో సీరియస్ గా ఉన్నారని తెలిసింది. అలాగే ఎప్పటి నుంచో పార్టీ టికెట్ పై ఆశలు పెట్టుకుని ఉన్న సీనియర్ నేతలు, ఉద్యమ నాయకులు ఇప్పటివరకు రెండుసార్లు టికెట్ ఆశించి బంగపడ్డ నేతలు ఎన్నికల్లో ఏదో రకంగా పోటీ చేయాలనే పట్టుదలతో ఉన్నారు. బీఆర్ఎస్ నుంచి టికెట్ వస్తే కాంగ్రెస్, బిజెపిలలో ఏదో ఒక పార్టీ నుంచి పోటీ చేసి గెలవాలనే పట్టుదలతో ఉన్నాట్లు లీకులిస్తున్నారు. ప్రస్తుతం ఈ టిక్కెట్ల వ్యవహారమే బీఆర్ఎస్ లో హాట్ టాపిక్ గా మారింది. మరి టికెట్లు దక్కేది ఎవరికో వేచిచూడాల్సిందే

# నక్సలైట్లు కూడా ఇష్టపడే నాయకుడు ఆయన

- మంత్రి హరీశ్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు
- హుజూరాబాద్‌లో మాజీ ఎంపీ విగ్రహ ఆవిష్కరణ
- నక్సలైట్లకు కూడా నచ్చే నేత అంటూ స్టేట్‌మెంట్



**కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** మంత్రి హరీశ్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలో పర్యటించిన మంత్రి హరీశ్ రావు మాజీ రాజ్యసభ సభ్యుడు వొడితల రాజేశ్వర్ రావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన హరీశ్ రావు.. రాజేశ్వర్ రావు గురించి ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చారు. రాజేశ్వర్ రావు విగ్రహాన్ని తాను ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నట్లు మంత్రి చెప్పుకొచ్చారు. 2001 తరువాత తనకు రాజేశ్వర్ రావుతో సాన్నిహిత్యం పెరిగిందని హరీశ్ రావు తెలిపారు. ఇప్పుడు గనక రాజేశ్వర్ రావు బ్రతికి ఉంటే.. తెలంగాణ అభివృద్ధిని చూసి ఎంతో సంతోషపడేవారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో రాజేశ్వర్ రావు రాసే సాహిత్యం, వ్యాసాలు కీలక పాత్ర పోషించాయని వివరించారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా ఎదిగిన వ్యక్తి రాజేశ్వర్ రావు అని తన ఉరి పేరునే ఇంటి పేరుగా మార్చుకున్న మహనేత అంటూ హరీశ్ రావు కొనియాడారు. ఆ రోజుల్లో నక్సలైట్లు అంటే రాజకీయ నేతలు భయపడేవారని కానీ నక్సలైట్లు కూడా ఇష్టపడే నాయకుడు రాజేశ్వర్ రావు అని చెప్పుకొచ్చారు. రాజేశ్వర్ రావు కుటుంబం నుంచి తాను చాలా నేర్చుకున్నానని హరీశ్ రావు గుర్తు చేసుకున్నారు. రాజకీయంగా ఎంత ఎదిగినా తన స్వగ్రామాన్ని మాత్రం మర్చిపోని వ్యక్తి రాజేశ్వర్ రావు అని హరీష్ వివరించారు.

**పరిశుభ్రతే ఆరోగ్య మంత్రం**

అంతకు ముందు సిద్దిపేటలో మంత్రి హరీశ్ రావు "నడకతో ఆరోగ్యం చెత్త ఏరివేతతో స్వచ్ఛ పట్టణం" కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలంటూ హరీశ్ రావు ప్రచారం నిర్వహించారు. చెత్త వల్ల కలిగే అనర్థాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా పట్టణంలోని 18వ వార్డులో నడుచుకుంటూ వెళ్తూ చెత్తను స్వయంగా సేకరించారు. మార్గ మధ్యలో మోరీలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను మంత్రి స్వయంగా చేత్తో తొలగించారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడిన కేసీఆర్

- హైదరాబాద్ కు సముద్రాన్ని తెచ్చిన ఘనత కేసీఅర్ దే
- బీఆర్ఎస్ పార్టీకి 2సార్లు ఓట్లు వేసి ప్రజలు కష్టాలు అనుభవిస్తున్నారు
- హైదరాబాద్ పరిస్థితి చూస్తే బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు అడిగే హక్కు లేదు

**- ఎం.ఆర్ శ్రీనివాసరావు**





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్ నగరంలో వర్షాల వల్ల వరదలు ముంచెత్తుతున్నాయి. హైదరాబాద్ నగరంలో వర్షం పడితే చాలు రోడ్లు జలాశయాలను తలపిస్తాయి. దీంతో నగర ప్రజల జీవనం అస్తవ్యస్తంగా మారడం, విపరీతమైన ట్రాఫిక్ ఇబ్బందులతో పరిస్థితి అస్తవ్యస్థంగా మారింది. దీంతో హైదరాబాద్ వాసులకు వర్షం పడుతుంది అంటేనే చాలా ఆందోళన చెందుతున్నారని టిపిసిసి సెక్రెటరీ ఎం ఆర్ శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు.నగరంలో ఏళ్ల తరబడి వర్షాల కారణంగా ఇటువంటి పరిస్థితులు చోటు చేసుకుంటున్నా, సమస్యను పరిష్కరించడంలో కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్న చర్చ జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ నగరాన్ని లండన్ లా, అమెరికాలోని డల్లాస్ లా అద్భుతంగా తీర్చిదిద్దుతామని తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రకటించారనిఅయితే అప్పటి నుండి ఇప్పటికీ హైదరాబాద్ లో పరిస్థితులు అసలు ఏ మాత్రం మారలేదన్నారు. విశ్వ నగరంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దుతామని బీఆర్ఎస్ నేతలు చెప్పినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. చినుకు పడితే చాలు హైదరాబాద్ నగరం ఇంకా చిత్తడిగానే మారుతుందన్నారు. గత ప్రభుత్వాల కంటే హైదరాబాద్ పరిస్థితి మరింత గా దిగజారిందని డ్రైనేజీలు రోడ్లమీదనే ప్రవహిస్తున్నాయన్నారు. చాలా కాలనీలలో మోకాళ్ళ లోతు నీళ్లలో మునిగిపోతున్నాయన్నారు నగర రహదారులన్నీ చిన్నపాటి చెరువులను తలపిస్తున్నాయి. దీంతో తాజాగా హైదరాబాద్ లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు కేసీఆర్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తున్నారు. ఇప్పుడు హైదరాబాద్ లోని రోడ్లను చూపి లండన్, అమెరికా రోడ్లు ఇవి అంటు ప్రశ్నిస్తున్నారు. ఇక తాజాగా బీఆర్ఎస్ ప్రభుత్వంపై కాంగ్రెస్ నేతలు ట్విట్టర్ ఖాతాలో నగర రోడ్ల దుస్థితిపై పోస్ట్ చేసి నగరవాసులు ఆలోచించేలా చేసింది. మాటిస్తే తల నరుకుంటా కాని దానిని తప్పననే కేసీఅర్ హైదరాబాద్ కు సముద్రం తీసుకొస్తానన్న హామీని నిజం చేశారని ఎద్దేవ చేశారు ఎం ఆర్ శ్రీనివాసరావు.

# వైసీపీ పాలనలో వృక్షాలు కూడా విలపిస్తున్నాయి



అమరావతి (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనల సందర్భంగా చెట్లు నరికడాన్ని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తీవ్రంగా తప్పుబట్టారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో వృక్షాలు కూడా విలపిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో చెట్లు నరికిన ఫొటోలను సోమవారం పవన్ కళ్యాణ్ తన ట్విటర్ ఖాతాలో పోస్ట్ చేశారు. విచక్షణారహితంగా చెట్లు నరకవద్దని సంబంధిత అధికారులకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి చెప్పాలన్నారు. కోనసీమలో కొబ్బరి చెట్టును ఇంటికి పెద్ద కొడుకుగా భావిస్తారని.. అలాంటి కొబ్బరి చెట్లను సైతం నిలువునా నరికేశారని పవన్ కళ్యాణ్ ఆక్షేపించారు. తమిళనాడులో చెట్టును కుటుంబ సభ్యునిగా చూసుకుంటారని పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో ఆస్తులు కూడబెట్టుకొనే వాళ్లు ఈ విషయం కూడా తెలుసుకోవాలని ఆయన హితవుపలికారు. ఈ సందర్భంగా జంధ్యాల పాపయ్యశాస్త్రి 'పుష్ప విలాపం' పద్యాలను పవన్ కళ్యాణ్ ప్రస్తావించారు. "ఓయీ మానవుడా.!! బుద్ధదేవుని భూమిలో పుట్టినావు సహజమగు ప్రేమ నీలోన చచ్చెనేమి అందమును హత్య చేసెడి హంతకుండా మైలపడిపోయెనోయి నీ, మనుజ జన్మ అని దూషించు పూలకన్నియల కోయలేక వట్టిచేతులతో వచ్చిన నాయీ హృదయ కుసుమాంజలి గైకొని నాపై నీ కరుణశ్రీరేఖలను ప్రసరింపుము ప్రభు ప్రభూ " అనే పద్యాన్ని పవన్ కళ్యాణ్ పోస్ట్ చేశారు.

# ఆ హామీల సంగతేంటీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** తెలంగాణ రాకముందు ఇచ్చిన హామీలు కేసీఆర్ ఎందుకు నెరవేరుస్తలేరని ప్రశ్నించారు బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్. ఇవాళ ఆయన మిడియాతో మాట్లాడుతూ.. 2014లో అధికారంలోకి వచ్చాక కేంద్ర ప్రభుత్వం అబ్బుర పడే రీతిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని కేసీఆర్ చెప్పారని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు సాధ్యం కాదు?వారికి డబ్బులిస్తే వారే ఇండ్లు కట్టుకుంటారని ఆనాడే చెప్పాము?కానీ కేసీఆర్ మామాట వినలేదని ఆయన వ్యాఖ్యానించారు. రెండోసారి అధికారంలోకి వచ్చాక కేసీఆర్ కళ్ళు నెత్తికెక్కాయని, నేటి ధర్నా రాజకీయ కార్యక్రమం కాదు? పేద ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే సభ అని ఆయన మండిపడ్డారు.బాట సింగారం లో కట్టిన ఇండ్ల గోడలు పెచ్చులూరి పోయాయి?కానీ అర్హులకు అందలేదని, మేము సందర్శిద్దామని వెళ్తుంటే కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని, నన్ను పోలీసులతో అరెస్ట్ చేయించారని ఆయన ధ్వజమెత్తారు. 2023 తర్వాత మీ ప్రభుత్వం ఖతమే? మళ్ళీ కేసీఆర్ కు ఓటు వేయమని పేద ప్రజలు చర్చించుకుంటున్నారని, ఒక్కో ఇంటి నిర్మాణానికి హడ్కో ద్వారా 2 లక్షల రూపాయల కేంద్ర ప్రభుత్వ డబ్బులు తీసుకున్నావ్ కేసీఆర్ నీ అబ్బ జాగీరా ?డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి చూపియ్యి అని ఆయన అన్నారు. ధనిక రాష్ట్రం అయితే ఇండ్లు ఎందుకు నిర్మిస్తలేరు.. హుజురాబాద్ ఎన్నికల్లో పాత్రికేయులకు ఇస్తానన్న ఇండ్లు ఏమయ్యాయి?? కూలి చేసుకున్న పైసలు బార్ షాపులకు వెళ్తున్నాయి. బీజేపీ ప్రభుత్వం వస్తే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తాం. ఇంట్లో ఉన్న ఇద్దరు వృద్దులకు పెన్షన్ ఇస్తాము. అర్హులైన పేద రైతులకే రైతు బంధు,రైతు భీమా ఇస్తాం' అని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారుహైదరాబాద్ లోని జలవిహార్‌లో ఈటల రాజేందర్ మాట్లాడారు. రేపటి తెలంగాణ ఆకాంక్షల వేదిక అధ్యక్షతన జరిగిన మేధావుల సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో యూనివర్సిటీలను నిర్వీర్యం చేశారని అన్నారు. ప్రైవేట్ యూనివర్సిటీలను ఏర్పాటు చేసి పేదలకు ఉన్నత విద్య దూరం చేశారని విమర్శించారు. 30 మంది విద్యార్థులకు ఒక టీచర్ పేరుతో దాదాపుగా 8 వేల స్కూళ్లను మూసివేశారని అన్నారు. పీహెచ్‌డీ చేసినవారు రూ.5 వేలకు పని చేస్తున్నారని అన్నారు. ఈ పరిస్థితులను చూస్తే రాష్ట్రంలో విద్యావ్యవస్థ ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు.దళిత బంధు, బీసీలకు లక్ష రూపాయల సహాయం అనేది ఓట్ల కోసమేనని విమర్శించారు. కేసీఆర్‌కు అధికారంపై ఉన్న ప్రేమ, ప్రజల మీద లేదని అన్నారు.

# నిజాంపేట్‌లో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములు

- కబ్జాలపై కదలని రెవెన్యూ, మున్సిపల్ యంత్రాంగం - ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు బీజేపీ నాయకుల ఫిర్యాదు





**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల ప్రభుత్వ భూములు క్రమక్రమంగా కబ్జాలకు గురవుతుంటే పూర్తిస్థాయిలో అడ్డుకోవాల్సిన రెవెన్యూ, మున్సిపల్ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని సోమవారం స్థానిక బీజేపీ నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ నిజాంపేట్ పరిధిలోని సర్వేనెంబర్ 334, 346, 191 లో కొందరు ప్రభుత్వ భూములను దర్జాగా ఆక్రమించుకుని చిన్నచిన్న ప్లాట్లు చేసి, షెడ్‌లు, ఇంటి నిర్మాణాలు చేపట్టి రూ. 15 నుంచి రూ. 30 లక్షల వరకు విక్రయిస్తున్నారని, అయినప్పటికీ మున్సిపల్, రెవెన్యూ అధికారులు కనీసం చర్యలు తీసుకోవడం లేదని, అధికార పార్టీకి చెందిన కొందరు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ భూముల ఆక్రమణల్లో ప్రత్యక్ష, పరోక్ష పాత్ర పోషిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూముల్లో ఆక్రమించుకుని, నిర్మించిన చిన్న చిన్న ఇళ్లకి సరైన ఇంటి పన్ను, ఇంటి నెంబరు లేకున్నా జీవో 59 కింద రెగ్యులర్ చేసుకునేందుకు కబ్జాదారులు రెవెన్యూ ఉద్యోగులు, వెరిఫికేషన్ అధికారులతో ములాఖత్ అవుతూ ఒప్పందాలు చేసుకుంటున్నారని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా బాచుపల్లి సర్వేనెంబర్ 491/బి -21 గుంటలు ప్రభుత్వ స్థలం, దాదాపు ఎకరం పైచిలుకు సర్వేనెంబర్ 490 ప్రభుత్వ భూములు 491/ఎ నందనవనం కాలనీ ప్లాట్ నెంబర్లతో అనుమతులు తీసుకుని ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నా విషయం తెలిసి కూడా మున్సిపల్, రెవెన్యూ అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు.

అదేవిధంగా సర్వేనెంబర్ 191, ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ భూమిలో సర్వే నెంబర్ 107, ప్లాట్ నెంబర్ 135గా చూపిస్తూ 200 గజాల స్థలానికి కాంపౌండ్ వాల్, ఇంటి నిర్మాణంపై ఫిర్యాదు చేశామని, ఇప్పటికైనా మున్సిపల్, రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూముల పరిరక్షణలో చిత్తశుద్ధితో పనిచేయాలని, కొందరు అధికార బీఆర్ఎస్ నాయకులకు వత్తాసు పలకడం సరైంది కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆకుల సతీష్, స్పోక్స్ పర్సన్ కౌశిక్ నాయుడు, కిసాన్ మోర్చా అధ్యక్షులు ప్రసాద్ రాజు, ఎస్టీ మోర్చా అధ్యక్షులు అశోక్ నాయక్, కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588